
# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com

శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామివారికి సప్త వర్ణ శోభిత పుష్ప యాగం..!

లోపలి పేజీలో


అనంతపురము | సంపుటి:02 | సంచిక:194 | బుధవారం | మార్చి 26, 2025 | ఎడిటర్: కె.పురుషోత్తమకుమార్ | పేజీలు :8 | వెల:రూ 5/-


published from Ananthapuramu, Eluru, Kadapa, Kakinada, Vijayawada, Circulated at AndhraPradesh & Telangana






# సిటీ ప్లానర్ ప్రసాద్ పాపం పండినట్లేనా..?

## బిల్డింగ్ లలో దోచుకున్నదెంత ..దాచుకొన్నదెంత...



GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

Establishment - MA&UD Department - Town and Country Planning Department - Working arrangements of certain Town Planning Officers on full time OD basis on administrative grounds - Orders - Issued.

MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT (B1) DEPARTMENT

G.O.Rt.No.226 Dated:25.03.2025

Read:

E-File (computer No.2518140) received from the DT&CP, A.P. Mangalgiri.

ORDER:

In the circumstances reported by the Director of Town and Country Planning, A.P. Manglagiri in the reference read above and after careful consideration, Government hereby permit the Director of Town & Country Planning A.P. Mangalagiri to post the following officers on full time OD and working arrangement basis, until further orders:-

a. Sri GVGSV Prasad, Additional Director/Chief City Planner, Vijayawada Municipal Corporation, Vijayawada is posted on full time OD basis to O/o the DT&CP, AP, Mangalagiri to look after Master Plan Cell and UDAs activities.

b. Sri K.Sanjay Ratna Kumar, Joint Director, VKPCPIRUDA, Visakhapatnam is posted on full time OD basis as Chief City Planner, Vijayawada Municipal Corporation, Vijayawada.

c. Smt.V.Shilpa, Joint Director/Chief Urban Planner, VMRDA, Visakhapatnam is kept in-charge of the post of Joint Director, VKPCPIRUDA, Visakhapatnam in addition to her normal works.

-మాజీమంత్రి తో ములాఖత్ పెట్టుకుని...
-దర్గా భూముల్లో భారీ దోపిడీ చేసినా..
-అతి పెద్ద కార్పొరేషన్ నే అవినీతి మయం చేసి...
-63 డివిజన్ల లో అడ్డగోలుగా నిర్మాణాలు చేయించి...
-అత్యల్పం ఆరు లక్షల నుంచి ఆపై ఎంతయిన అన్నట్లుగా..
-అరవై నెలల్లో చేసిన అక్రమాలెన్నో...
-అందుకు బదిలీ మాత్రమే సరి పోతుందా...
-కూటమి ప్రభుత్వం లో నైన కఠిన చర్యలుంటాయను కుంటే...
-అవినీతి సొమ్ముతో ఆమ్యామ్యా అయిపోయరా...!
-పురపాలక శాఖ పూర్తి దృష్టి సారించినట్లేనా...
-ప్రసాద్ ల ప్లాన్ ల వెనుక ఉన్న పాపాల చిట్టా ఏమిటీ..

ప్లాన్ లిస్తూ..
-కమిషనర్ ను కూర్చీకే పరిమితం చేసి..
-ఫిర్యాదులు వస్తే పట్టించు కోకుండా..

-టిపిఓ శ్రీనివాస రావు ఉసురు తగిలినట్లేనా..!
-ప్లానింగ్ సెక్రెటరి పాపం కొట్టుకున్నట్లేనా..!
-లోకాయుక్త లో లొల్లి పెట్టి... బిల్డర్లతో లాలూచీ పడి ..
-బ్రోకర్ భార్గవ్ అక్రమాలకు అండగా ఉండి ..

-ఆ సత్యము మాటలు విని అడ్డగోలుగా కూల్చి వేసి...
-చింతల చెరువు ఎండిపోకుండా కాపాడుతూ..
-అబద్ధాల వాయిస్ లకు అండగా నిలుస్తూ..
-గంధం ప్రసాద్ అవినీతి అడ్డు గోడగా నిలబడి..

-ఆ కార్పొరేటర్ అవినీతి లో వాటాలు పంచుకుంటూ..
-తాడేపల్లి ప్యాలెస్ తో సత్సంబంధాలున్నాయని..
-నోట్ల కట్టల కోసం కట్టడాలు కూల్చుతూ..
-పచ్చకాగితాలు ఇస్తే ప్లాన్ లేకున్నా పక్కాగా తప్పుడు





(రామమోహన్ రెడ్డి, సంపాదకులు)

చీఫ్ సిటీ ప్లానర్ జీవి జీవి ఎస్వీ ప్రసాద్.ఈ పేరు రాష్ట్ర పురపాలక శాఖలో పరిచయం అక్కర్లేనిది.ఎందుకంటే రాష్ట్రంలో అతిపెద్ద కార్పొరేషన్ లో 64 డివిజనలతో రెండవ స్థానంలో ఉన్న బెజవాడ కార్పొరేషన్ లో అడిషనల్ డైరెక్టర్ మరియు చీఫ్ సిటీ ప్లానర్ గా బాధ్యతలు

మిగతా 2లో

# 2047 నాటికి తలసరి ఆదాయం రూ.55 లక్షలు చేరుకోవాలి



**2029 నాటికి సాధించాల్సిన లక్ష్యాలపై కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు చర్చ**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

స్వర్ణాంధ్ర 2047 కంటే ముందు 2029 నాటికి సాధించాల్సిన లక్ష్యాలపై కలెక్టర్ల సదస్సులో చర్చించారు. 2029 నాటికి 29.29 లక్షల కోట్ల రాష్ట్ర స్థూల ఉత్పత్తి సాధన లక్ష్యంగా కార్యాచరణ రూపొందించారు. దీని కోసం వచ్చే ఐదేళ్లలో రూ.40.43 లక్షల కోట్లు అవసరం అవుతాయని అంచనా వేశారు. సర్వీసు రంగం ద్వారా 19.52 లక్షల కోట్ల మేర పెట్టుబడులు వస్తాయని స్పష్టం చేశారు. పరిశ్రమల రంగం ద్వారా రూ. 11.9 లక్షల కోట్ల మేర పెట్టుబడులు వచ్చే అవకాశం ఉంది. వ్యవసాయం అనుబంధ రంగాల ద్వారా 5.85 లక్షల కోట్ల మేర పెట్టుబడులు వస్తాయని అంచనా వేశారు.

ఏటా 15% వృద్ధితో స్వర్ణాంధ్ర-2047 విజన్: ఈ మూడు రంగాల్లోనూ ప్రభుత్వ పెట్టుబడులు రూ.9.29 లక్షల కోట్ల మేర, ప్రైవేటు పెట్టుబడులు రూ.31.14 లక్షల కోట్లు వచ్చే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ ద్వారానే 4.81 లక్షల కోట్లు, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా 2.5 లక్షల కోట్లు, వినూత్న విధానాల ద్వారా 2 లక్షల కోట్లు పెట్టుబడులు సాధించేలా లక్ష్యాలుగా తెలిపారు. ఏడాదికి 15 శాతం వృద్ధి సాధనతో స్వర్ణాంధ్ర-2047 విజన్ సాధించాలని నిర్ణయం.

తలసరి ఆదాయం రూ.55 లక్షలు చేరుకోవాలని లక్ష్యం: 2047 నాటికి రూ.308 లక్షల కోట్ల ఆర్థిక వ్యవస్థగా ఏపీ నిలవాలని, రాష్ట్ర తలసరి ఆదాయం 55 లక్షలు చేరుకోవడమే లక్ష్యమన్నారు. సగటు జీవిత కాలం 85 ఏళ్లకు పెంచడం, సంపూర్ణ అక్షరాస్యత, 60 శాతం పట్టణీకరణ, 2 శాతానికి నిరుద్యోగితను తగ్గించడం లక్ష్యమన్నారు. 39.12 లక్షల కోట్ల ఎగుమతులు సాధించడం లక్ష్యాలుగా పేర్కొన్నారు.

1,100 మంది ఉద్యోగులతో విజన్ యాక్షన్‌ప్లాన్: 2029 నాటికి తలసరి ఆదాయం రూ.5.42 లక్షలకు చేరుకోవాలని లక్ష్యంగా నిర్ణయించారు. రాష్ట్రం, జిల్లా, నియోజకవర్గం, మండలం, మున్సిపాలిటీ, సచివాలయం స్థాయిలో విజన్ యాక్షన్ ప్లాన్ రూపొందించారు. విజన్ అమలుకు 1100 మంది ఉద్యోగులతో విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్స్, రంగాల వారీగా జీఎస్‌డీపీతో వివిధ శాఖల మ్యాపింగ్ చేయనున్నారు. 2025-2026కు 17 శాతం పైగా జీఎస్‌డీపీ వృద్ధి లక్ష్యమని ప్రభుత్వం స్పష్టం చేసింది.

## ఆలయ ప్రసాదాల పై జీఎస్టీ మినహాయింపు: నిర్మలా సీతారామన్



న్యూఢిల్లీ: పార్లమెంటులో జరిగిన బడ్జెట్ సమావేశాల్లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆలయ ప్రసాదాలకు జీఎస్టీ నుంచి మినహాయింపు కల్పిస్తున్నట్లు ప్రకటించారు. లోక్‌సభలో ఆర్థిక బిల్లు 2025పై చర్చ సందర్భంగా ఈ కీలక ప్రకటన చేశారు. ఈ నిర్ణయం భక్తులపై ఉన్న పన్ను భారం తగ్గించడంతోపాటు ఆలయాల్లో ప్రసాదాల పంపిణీకి మరింత ప్రోత్సాహం అందించనుంది. ఆలయ కమిటీల నుంచి వచ్చిన అభ్యర్థనలపై కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. గతంలో ప్రసాదాల విక్రయాలపై జీఎస్టీ అమలులో ఉండటంతో ఆలయాలకు ఆర్థిక భారం పెరిగింది. అయితే, తాజా నిర్ణయంతో భక్తులకు ప్రసాదాలు సరసమైన ధరలకు అందే అవకాశం ఉంది.

మిగతా 2లో

## ఆస్తిపన్ను బకాయిదారులకు 50శాతం రాయితీ ప్రకటించిన మున్సిపల్ శాఖ

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఆస్తి పన్ను బకాయిదారులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ తెలిపింది. ఆస్తి పన్నుపై వడ్డీ బకాయిల్లో రాయితీ ప్రకటిస్తూ మున్సిపల్ శాఖ జీవో జారీ చేసింది. ఈనెలాఖరు వరకు పెండింగ్‌లో ఉన్న ప్రాపర్టీ టాక్స్ వడ్డీ బకాయిల్లో 50 శాతం రాయితీ కల్పిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది మున్సిపల్ శాఖ. ప్రజల నుంచి భారీగా విజ్ఞప్తులు రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు ప్రభుత్వం ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. దీంతో కొన్నేళ్లుగా పేరుకు పోయిన కోట్లాది రూపాయల బకాయిలు వసూలు అవుతాయని అధికారులు అభిప్రాయ పడుతున్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ కీలక నిర్ణయంపై ప్రజలు, పన్ను బకాయి పడిన వారు స్వాగతిస్తున్నారు.

ఏప్రిల్ 3న తెలంగాణ కొత్త మంత్రుల ప్రమాణం..?

నాకు మంత్రి పదవి ఖాయం... ఆ శాఖ అంటే ఇష్టం

2

టీడీపీ, వైసీపీ పార్టీలవి నీచ రాజకీయాలు- పెట్రో ధరలపై భగ్గుమన్న షర్మిల

2

జమిలి ఎన్నికలపై ఏర్పాటైన జేపీసీ గడువు పొడిగింపు

ప్రజాభూమి

## దేనికైనా సిద్ధంగా ఉన్నా: కాకాణి గోవర్ధన్

(ప్రజాభూమి)ప్రతినిధి,అమరావతి:

తాటిపర్తిలో క్వార్ట్జ్ అక్రమ రవాణా అభియోగాల నేపథ్యంలో వైసీపీ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ పై కేసు నమోదైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... ఇప్పటి వరకు తనపై ఆరు కేసులు నమోదయ్యాయని, నిన్న మరో కేసు పెట్టారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మరుసటి రోజు నుంచే తన గళాన్ని వినిపిస్తున్నానని చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని అడిగితే కేసులు పెడుతున్నారని కాకాణి మండిపడ్డారు. ఏదో ఒక రకంగా తనపై కేసులు పెడుతున్నారని విమర్శించారు. తాజాగా క్వార్ట్జ్ కి సంబంధించి కేసు పెట్టారని దుయ్యబట్టారు. తాను తప్పు చేయలేదని... దేనికైనా సిద్ధంగానే ఉన్నానని చెప్పారు. కేసులకు భయపడే ప్రసక్తే లేదని అన్నారు.



# సిటీ ప్లానర్ ప్రసాద్ పాపం పండి నట్లేనా..?

మొదటిపేజీ తరువాయి

నిర్వహించిన నేడు బదిలీపై రాష్ట్ర టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ కార్యాలయంకు బదిలీ అయ్యారు. ఈ బదిలీ సాధారణమే కదా ఎందుకో ఇంత అని అనుకోవచ్చు. అలా అనుకుంటే పప్పులో కాలేసి నట్లే.ఎందుకంటే "ఏ దేశమేగిన ఎందుకాలిడిన పొగడరా నీ తల్లి భూమి భారతిని "అని మన దేశం గొప్ప తనం గురించి గొప్ప గేయం ఉండొ ఇక్కడ ఈయన గొప్పదనం కూడా అంత కంటే ఎక్కువగా ఉంది. కదువులో బిడ్డ కి నెలలు నిండితేనే కానీ లోకం చూడదు అన్నట్టు కూటమి ప్రభుత్వం మీ కూడా నెలలు నిండి తేగాని ఈయన చరిత్ర తెలుసు కోలేక పోయింది.ఏమిటయ్యా ఈ చరిత్ర అంటే బెజవాడ కార్పొరేషన్ పరిధిలో ఉన్న 64 డివిజన్ లలో దాదాపు 60 నెలలు గా నిర్మించిన వేలాది కట్టడాలలో ఉన్న గోడలను అడిగితే అవే ఆవేదనతో చెబుతాయి. ఆ బిల్డింగ్ ల నిర్మాణాలు అక్రమ సక్రమమా అని.అక్రమాలను సక్రమాలు చేయడానికి ఈ అధికారులు పడిన అగచాట్లు అన్ని ఇన్ని కావు... అవి చెప్పటానికి రాయడానికి పేజీలు సరిపోవు.రాసిన చదవటానికి రోజులు చాలవు. అన్ని రకాల నీతి మాలిన పనులు దాగి ఉన్నాయి.

ఒకరు కొంప కట్టు కోవాలని అనుకుంటే అడిగింది ఇస్తేనే లేకుంటే ఆ కొంపకు ఎన్ని కన్నాలు ఎన్ని సార్లు పడతాయో తెలియని వైచిత్రి ఇక్కడ నెలకొని ఉండేది.కొంప కోసం కొబ్బరి కాయ కొట్టాలంటే కార్పొరేషన్ లో ఉన్న బిల్డింగ్ మాఫీయా కాళ్ల దగ్గర మొకరిల్లి మొక్కులు చెల్లించు కొంటేనే కొట్టే కొబ్బరికాయకు కాస్త ప్రశాంతంగా ఉంటుంది.డివిజన్ వారిగా ఆయా కార్పొరేటర్ కి మొక్కలు చెల్లిస్తే ఆ బిల్డింగ్ ఏ దయిన సరే ఏమాత్రం ఆలస్యం కాకుండా అనుకున్నదే తాతడువుగా ఆన్లైన్ ప్లాన్ వచ్చి పడుతుంది.ఆ ప్లాన్ ఉండేది ఒకటి ఇక్కడ నిర్మాణం జరిగేది ఒకటి. ఇవన్నీ మొక్కులు చెల్లించు కుంటేనే. లేదంటే అసత్యం అని మొదలు పెట్టి అబద్ధాల వాయిస్ లు కోడై కూస్తాయి.ఇంకేముంది సిటీ ప్లానర్ చిర్రెత్తి పోయి ఆ నిర్మాణం చితికి పోయేలా చేసి ఆందుకు అడ్డంగా ఉన్న అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అందులో భాగంగానే టిపిఓ శ్రీనివాసరావు,ప్లానింగ్ సెక్రటరి వీరి అవినీతి వేటకు బలి అయ్యారు.ఇలా ఉన్న నేపథ్యంలో ఈ రాష్ట్రంలో నే అత్యంత అవినీతి గల అధికారి అన్న తప్పు కాదేమో అని అనాలా లేదా అన్నది పక్కన బెడితే విశాఖ బెజవాడ లో చేసిన అడ్డగోలు పనులు చూసి అచ్చర్యపోయిన విజిలెన్స్ అధికారులు అతనిపై చర్యలు తీసుకోవాలని నివేదిక ఇస్తే జీతాలు అపి ఒక జీఓ ఇచ్చారు.


ఆ జీవో ప్రకారం అతనికి జీతం అపి విశాఖ నుండి బెజవాడ కు బదిలీ చేశారు. ఈ బదిలీ లో ఎల్పీసీ లేకుండానే బెజవాడ కు బదిలీ అయ్యారు.సాధారణంగా ఈ దేశ రాజ్యాంగం ప్రకారం ఎల్పీసీ లేని అధికారికి సంతకాలు పెట్టి ఏదయినా మంజూరు చేసే అధికారం గల బాధ్యత ఇవ్వరు.కానీ నీతి కి నిజాయితీ మారుపేరు అని తనకు తానె ట్యాగ్ లైన్ తగిలించుకుని ఉన్న సిటీ ప్లానర్ ఏ టీపీఓ కు ఇవ్వని వార్డులు గంధం ప్రసాద్ కు కట్టబెట్టారు.ఇంకేముంది కాడెద్దులు తోడయ్యాయి పంట పొలం బీడుగా మారిందనే చందంగా భవాని పురం,విజయవాడ పశ్చిమనియోజకవర్గ పరిధిలో బిల్డింగ్ లలో చేయని అక్రమాలంటూ లేవు. ఒక బిల్డింగ్ బ్రోకర్ భార్గవ్ ను ఏర్పాటు చేసుకుని ఒక ప్రవేటు సైన్యాన్ని నడిపాడు ఆ ప్రసాద్.అదంతా ఈ ప్రసాద్ కు తెలిసినా అక్కడ నుంచి వచ్చే ప్రసాదాల రుచి తో ఎన్ని కఠోర వాస్తవాలు బైటికి వస్తున్న లెక్కచేయని ధీరుడులాగా కార్పొరేషన్ కు గండి కొట్టి వీరు దండుకొన్నారు.దీనికి సాక్ష్యాలు గా దర్గా భూముల్లో నిర్మితమైన రేకుల షెడ్ లని పరిశీలిస్తే తెలిసి పోతుంది.ఇక ఇలానే కృష్ణలంక లో కట్టిన కట్టే నిర్మాణాలు చూస్తే నిజంగా నవ్యాంధ్రప్రదేశ్ లోనే ఉన్నామా అనే అనుమానాలు వ్యక్తమవుతాయి.ఇలా ఒకటి కాదు 64 డివిజన్ లలో అబ్బో అక్రమ నిర్మాణాలకు కోదువే లేదు.

ఇవన్నీ ఇలా చేయడానికి ఎలా సాధ్యం అంటే గత ప్రభుత్వం లో మంత్రిగా ఉన్న వెల్లంపల్లి అండదండలు పుష్కలంగా ఉన్నాయని ,అలాగే దర్గా భూములు,భవాని ఐరన్ యార్డ్ పరిధికి ప్రాతినిధ్యం వహించే ఓ రెడ్డి కార్పొరేటర్ మధ్యవర్తిత్వం తో తాడేపల్లి ప్యాలెస్ పేరు చెప్పి ప్లాన్ లు ఇవ్వడం దండుకొవడం పరిపాటిగా మారిందనే విమర్శలు వెల్లువెత్తాయి. ఇలా వైసీపీ ప్రభుత్వ పెద్దల అండ దండలతో బెజవాడ కార్పొరేషన్ లో పట్టణ ప్రణాలిక విభాగం పూర్తిగా అవినీతి మయంలో కూరుకు పోయుందని కూటమి ఎమ్మెల్యే పశ్చిమ నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న తీరును చూసి పత్రికా కథనాలపై అరా తీయడం మరో ప్రక్క భారీగా పిర్యాదులు వెల్లవెత్తడం కేవలం చింతల చెరువు ఎండి పోకుండా ఉండేందుకు సిటీ ప్లానర్ ప్రసాద్ అండగ ఉన్నాడనే ఆరోపణలు రావడంతో ఎట్టకేలకు పురపాలక ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ బదిలీ చేస్తూ ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని అందిన ఫిర్యాదులు ,ఈయన హయాంలో జరిగిన ప్రతి నిర్మాణంపై పూర్తి స్థాయి విచారణ తో పాటు పోలీస్ కాలనీ బిల్డింగ్ విషయంలో బలైన నాటి టిపిఓ శ్రీనివాస రావు, మరో ఉద్యోగిల వివరాలు కూడా సేకరించి పూర్తి స్థాయి చర్యలు చేపట్టేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయా అధికార వర్గాల ద్వారా తెలుస్తోంది

# పలాసలో మౌలిక వసతులు కల్పనకు పెద్దపేట

ప్రజాభూమి పలాస:

రూ. ఐదు లక్షల అంచినా వ్యాయామంతో సీసీ రోడ్లు ఎమ్మెల్యే గౌతు శిరీష శంకుస్థాపన మౌలిక వసతులను కల్పించేందుకు పెద్దపీట వేస్తున్నామని అన్ని ప్రాంతాలకు రోడ్డు సదుపాయం కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని 18 వ వార్డు లోని మంకినమ్మ గుడి నుంచి 5 లక్షల ఇంచిన వ్యాయామంతో మున్సిపల్ సాధారణ నిధులతో సిసి రోడ్లు నిర్మాణానికి ఎమ్మెల్యే గౌతు శిరీష మున్సిపల్ చైర్మన్ బల్లా గిరిబాబులు సోమవారం శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా అవార్డు టిడిపి ఇన్చార్జ్ పైన చక్రధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు ఇప్పటికే పలు ప్రాంతాల్లో సిసి రోడ్లు మరుగు కాలువలు మంజూరు అవ్వగా పనులు జరుగుతున్నట్లు చెప్పారు ఇటీవల ఎంపీ ల్యాండ్స్ నిధులతో కూడా సిసి రోడ్లు మంజూరైన అంశాన్ని గుర్తు చేశారు మున్సిపాలిటీలోని మురుగు కాలువలను శుభ్రపరిచేందుకు కూటమి ప్రభుత్వం 40 లక్షల పైచిలుకునిధులను అందించిన సంగతిని గుర్తు చేశారు అలాగే ప్రజలు కూడా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని పిలుపు నిచ్చారు మన ఇంటిని ఎంత శుభ్రంగా ఉంచుతాము పరిసరాలపై కూడా అంతే శ్రద్ధ చూపాలని కోరారు కార్యక్రమంలో ఏపీడీపీసీ చైర్మన్ వద్ద బాబురావు పాటు పలువురు టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆలయ ప్రసాదాల పై జీఎస్టీ మినహాయింపు: నిర్మలా సీతారామన్

దీనికి తోడు, ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధికి ఇది ఎంతగానో సహాయపడనుంది. భక్తుల సానుభూతిని దృష్టిలో ఉంచుకుని కేంద్రం ఇలాంటి మరిన్ని భక్తిపూర్వక సేవలకు మద్దతు ఇచ్చే విధంగా నిర్ణయాలు తీసుకుంటుందని అంచనా. ప్రస్తుతం దేవాలయాలు, ప్రార్థనా మందిరాల్లో విక్రయించే ప్రసాదాలపై జీఎస్టీ విధింపునకు సంబంధించి భిన్నాభిప్రాయాలు ఉన్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఇది ఇకపై వర్తించదని స్పష్టంగా తెలిపింది. ఇది భక్తులకు అనుకూలమైన నిర్ణ యంగా ప్రభుత్వం అభివర్ణించింది. ఆలయాల్లో ప్రసాదాలు భక్తులకు నిస్వార్థంగా పంపిణీ చేయడం ఆనవాయితీగా ఉంది. అయితే, విక్రయించే ప్రసాదాలకు జీఎస్టీ విధింపుతో ఆలయ కమిటీలకు ఆర్థికంగా కొంత ఒత్తిడి ఏర్పడింది. అందుకే, దీనిని పూర్తిగా తొలగించేందుకు కేంద్రం ముందుకొచ్చింది.

ఆర్థిక బిల్లు 2025లో కీలక మార్పులు

ఈ ప్రకటనతో పాటు, నిర్మలా సీతారామన్ ఆర్థిక బిల్లు 2025లో ప్రతిపాదించిన 59 సవరణలను వివరించారు. ముఖ్యంగా, ఆన్‌లైన్ ప్రకటనలపై విధిస్తున్న ఈక్వలైజేషన్ లెవీ (డిజిటల్ పన్ను) రద్దు చేయనున్నట్లు ప్రకటించారు. ఇది గ్లోబల్ డిజిటల్ వాణిజ్య రంగంలో భారతదేశం పోటీ సామర్థ్యాన్ని పెంచేందుకు అనుకూలంగా మారనుంది. అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులలో నెలకొన్న అనిశ్చితిని తొలగించే దిశగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.ఈ నిర్ణయం భక్తులలో భారీ ఉత్సాహాన్ని కలిగిస్తోంది. ఆలయ కమిటీలు, అధ్యాత్మిక సంస్థలు దీన్ని హర్షిస్తూ, కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాయి. ప్రసాదాలపై జీఎస్టీ ఉండటంతో చాలాచోట్ల ఆలయ కమిటీలు భక్తుల నుంచి అదనపు చందా తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీని వల్ల ప్రసాదాల ఖరీదు కూడా పెరిగింది. కానీ, ఇప్పుడు పన్ను రద్దుతో భక్తులకు ప్రసాదాలను సరసమైన ధరలకు అందించగలిగే అవకాశముంది.పార్లమెంటు సమావేశాల్లో ఆర్థిక రంగానికి సంబంధించి మరిన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

స్టార్టప్‌లకు ప్రోత్సాహం: భారతదేశంలో స్టార్టప్‌ల వృద్ధికి మరింత ఊతమిచ్చేలా కొత్త విధానాలు ప్రవేశపెట్టారు.

డిజిటల్ పన్ను తొలగింపు: విదేశీ కంపెనీలు భారతదేశంలో నిర్వహించే ఆన్‌లైన్ ప్రకటనలపై విధిస్తున్న పన్నును పూర్తిగా తొలగించారు.

ఎక్సైజ్ సుంకాల సవరణలు: ద్రవ్యోల్బణం నియంత్రణలో భాగంగా కొన్ని ఉత్పత్తులపై ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించారు.

దేశీయ ఆర్థిక వృద్ధికి సానుకూల ప్రభావం

భక్తులకు ఊరట కలిగించే ఈ నిర్ణయంతో పాటు, కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఇతర ఆర్థిక నిర్ణయాలు దేశీయ వృద్ధికి బలాన్ని అందించనున్నాయి. ఆలయ ప్రసాదాలపై జీఎస్టీ తొలగించడం హిందూ ఆలయాలపై పన్నుల భారాన్ని తగ్గించడంతోపాటు భక్తులకు ఆర్థికంగా లాభంగా మారనుంది. డిజిటల్ పన్ను తొలగింపుతో అంతర్జాతీయ వ్యాపారాల్లో భారతదేశం పోటీ సామర్థ్యాన్ని పెంచుకోనుంది.

# వివేకా హత్య కేసు..సుప్రీంకోర్టులో ఏపీ ప్రభుత్వం అఫిడవిట్



న్యూఢిల్లీ:కడప వైసీపీ ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి గట్టి ఎదురు దెబ్బ తగిలింది. గతంలో తన బాబాయ్ వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో సీబీఐ నిందితుడిగా చేర్చిన అవినాష్ రెడ్డి ప్రస్తుతం బెయిల్ పై ఉన్నారు. అయితే ఈ కేసులో ఆయన పాత్రను నిర్ధారించేలా ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో కీలక అఫిడవిట్ దాఖలు చేసింది. దీంతో సుప్రీంకోర్టు ఈ వ్యవహారంపై ఎలా స్పందిస్తుందన్నది ఉత్కంఠ రేపుతోంది.అఫిడవిట్‌లో ఆశ్చర్యకరమైన విషయాలు వెల్లడించింది. కృష్ణారెడ్డి ఫిర్యాదుపై జరిపిన దర్యాప్తు విషయాలతో విచారణాధి కారి నివేదిక ఇచ్చారు. పులివెందుల కోర్టుకు ఇచ్చిన నివేదికను జత చేసి ప్రభుత్వం సుప్రీంకోర్టులో అఫిడవిట్ వేసింది. వివేకా హత్య కేసును తప్పుదోవ పట్టించేందుకు అవినాష్‌రెడ్డి ప్రయత్నించారు. సునీత, నర్రెడ్డి రాజశేఖర్‌రెడ్డిని ఈ కేసులో ఇరికించాలని చూశారు. అందులో భాగంగానే సీబీఐ అధికారి రామ్‌సింగ్, సునీత, నర్రెడ్డి రాజశేఖర్‌రెడ్డిపై కేసు నమోదు చేశారు అని అఫిడవిట్‌లో ఏపీ ప్రభుత్వం పేర్కొంది. వివేకా పీఏ కృష్ణారెడ్డిని రాం సింగ్ ఎప్పుడూ విచారించలేదని తనపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి అవినాశ్, ఆయన కుటుంబ సభ్యులకు వ్యతిరేకంగా స్టేట్మెంట్ తీసుకున్నారని కృష్ణారెడ్డి చెప్పిన దానిలో నిజం లేదని తెలిపింది. ఏఎస్ఐజీ రామకృష్ణారెడ్డి నివాసంలో తతంగం నడిపారని కేవలం 12 రోజుల్లోనే కట్టు కథలు అల్లి రాంసింగ్, సునీత, నర్రెడ్డిలపై కేసులు నమోదు చేశారని చెప్పింది. తన ఫిర్యాదును బలపరిచే ఒక్క ఆధారాన్ని కూడా కృష్ణారెడ్డి సమర్పించలేకపోయారని తెలిపింది.

# టీడీపీ, వైసీపీ పార్టీలవి నీచ రాజకీయాలు -పెట్రో ధరలపై భగ్గుమన్న షర్మిల

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-

తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోల్, డీజిల్ ధరలు అధికంగా ఉన్నాయని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. పెట్రోల్, డీజిల్ మీద పన్నులు తగ్గింపుపై టీడీపీ, వైసీపీ పార్టీలవి నీచ రాజకీయాలు అని విమర్శించారు. ప్రతిపక్షంలో ఒక మాట... అధికారపక్షంలో మరో మాట... గత 10 ఏళ్లుగా ఈ రెండు పార్టీల ప్రభుత్వాలు చేసింది దారి దోపిడీ తప్ప మరొకటి కాదని మండిపడ్డారు. వ్యాట్ పేరుతో ఏ రాష్ట్రంలో లేనంతగా ప్రజలపై పన్ను పోటు విధించారని ఆరోపించారు. దేశంలోనే అత్యధిక పన్నులు వేసిన రాష్ట్రంగా ముందువరసలో పెట్టి... రాష్ట్ర ప్రజానీకాన్ని లూటీ చేశారని షర్మిల మండిపడ్డారు. "ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో లీటరు పెట్రోల్ ధర రూ. 109.60, డీజిల్ ధర రూ. 97.47గా ఉంది. పొరుగు రాష్ట్రాలైన తమిళనాడులో పెట్రోల్ రూ. 100.86, డీజిల్ రూ. 92.39; కర్ణాటకలో పెట్రోల్ రూ. 102.90, డీజిల్ రూ. 88.99; తెలంగాణలో పెట్రోల్ రూ. 107.46, డీజిల్ రూ. 95.70గా ఉన్నాయి. ఈ లెక్కల ప్రకారం, ఏపీలో పెట్రోల్, డీజిల్ ధరలు ఇతర రాష్ట్రాల కంటే ఎక్కువగా ఉన్నాయని స్పష్టమవుతోంది" అని షర్మిల వివరించారు. చంద్రబాబు విపక్ష నేతగా ఉన్నప్పుడు లీటరుకు రూ. 17 తగ్గించాలని డిమాండ్ చేశారని, ఇప్పుడు ఆ హామీని నిలబెట్టుకోవాలని షర్మిల డిమాండ్ చేశారు. గతంలో జగన్ కూడా పెట్రోల్, డీజిల్ ధరలపై విమర్శలు చేసి, అధికారంలోకి వచ్చాక వాటిని పెంచారని గుర్తు చేసింది. రెండు పార్టీలు కలిసి ప్రజల నుంచి రూ. 50 వేల కోట్లు వసూలు చేశాయని ఆరోపించారు. "కూటమి ప్రభుత్వాన్ని గెలిపిస్తే ఇంధనం ధరలు తగ్గిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఇప్పుడు మీరు అధికారంలో ఉన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం ఎప్పటి నుంచి ధరలు తగ్గిస్తారో సమాధానం చెప్పాలి. 17 రూపాయలు ధర తగ్గించి ఇచ్చిన హామీ వెంటనే నిలబెట్టుకోవాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం" అని షర్మిల స్పష్టం చేశారు.

# జమిలి ఎన్నికలపై ఏర్పాటైన జేపీసీ గడువు పొడిగింపు

రాజ్యాంగ సవరణ బిల్లుపై అధ్యయనం చేసేందుకు జేపీసీ ఏర్పాటు

ఏప్రిల్ 4వ తేదీతో ముగియనున్న జేపీసీ కాలపరిమితి

గడువు పొడిగిస్తూ తీర్మానం ప్రతిపాదించిన బీజేపీ ఎంపీ పీపీ చౌదరి

వర్షాకాల సమావేశాల చివరి వారంలో తొలి రోజు వరకు గడువు

న్యూఢిల్లీ:జమిలి ఎన్నికల కోసం ఏర్పాటు చేసిన సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) కాలపరిమితిని పెంచేందుకు లోక్‌సభ అంగీకరించింది. జమిలి ఎన్నికల కోసం లోక్‌సభలో ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణ బిల్లుపై అధ్యయనం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం జేపీసీని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. తాజాగా, బీజేపీ ఎంపీ పీపీ చౌదరి ప్రతిపాదించిన గడువు పెంపు తీర్మానానికి సభ ఆమోదం తెలిపింది. రాబోయే వర్షాకాల సమావేశాల చివరి వారంలో తొలి రోజు వరకు గడువును పొడిగించింది.39 మంది ఎంపీలతో ఏర్పాటు చేసిన జేపీసీ కమిటీ ఈ బిల్లును అధ్యయనం చేస్తోంది. ఇందులో లోక్‌సభ నుంచి 27, రాజ్యసభ నుంచి 12 మంది సభ్యులు ఉన్నారు. వాస్తవానికి ఈ కమిటీ కాలపరిమితి ఏప్రిల్ 4న ముగియనుంది. ఈ బిల్లుపై చేయాల్సిన పని ఇంకా మిగిలి ఉందని అధికార వర్గాలు వెల్లడించిన నేపథ్యంలో జేపీసీ గడువు పొడిగించే తీర్మానానికి లోక్ సభ ఆమోదం తెలిపింది.

# ఏప్రిల్ 3న తెలంగాణ కొత్త మంత్రుల ప్రమాణం..?

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

తెలంగాణలో మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ అధిష్ఠానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. నలుగురు కొత్త మంత్రులు ప్రమాణం స్వీకారం చేయనున్నారు. ఏప్రిల్ 3న వీరి ప్రమాణ స్వీకారోత్సవం ఉంటుందని తెలుస్తోంది. ఇక నలుగురు మంత్రుల్లో ఇద్దరు బీసీలు, రెడ్డి, ఎస్సీ సామాజిక వర్గాలకు చెందిన వారికి మంత్రివర్గంలో చోటు దక్కనున్నట్లు సమాచారం.ఈ మేరకు రాష్ట్ర కోర్ కమిటీ నుంచి ఏఐసీసీ వివరాలు తీసుకుందని తెలుస్తోంది. రెడ్డి సామాజిక వర్గంలో రాజగోపాల్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డిలో ఒకరికి మంత్రివర్గంలో చోటు దక్కే అవకాశం ఉంది. ఎస్సీలో చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వ ామికి... బీసీ సామాజిక వర్గంలో ఆది శ్రీనివాస్, శ్రీహరి ముదిరాజ్‌లకు చోటు దక్కే అవకాశం ఉందని సమాచారం. మొత్తం ఆరు ఖాళీల్లో నాలుగింటిని భర్తీ చేసే అవకాశం ఉంది. ఒకవేళ మరో స్థానం భర్తీ చేయాలనుకుంటే మైనారిటీ వర్గానికి చెందిన ఎమ్మెల్సీ అమీర్ అలీఖాన్‌కు చోటు దక్కే అవకాశం ఉంది.

# నాకు మంత్రి పదవి ఖాయం... ఆ శాఖ అంటే ఇష్టం

## మంత్రి పదవిపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

తెలంగాణ రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం కుదిరినట్లు తెలుస్తోంది. మంత్రుల జాబితా దాదాపు రెడీ అయిపోయింది. ఆ జాబితాకు అధిష్టానం సైతం ఆమోద ముద్ర వేసింది అనేప్రచారం జరుగుతుంది. ఇలాంటి తరుణంలో మంత్రివర్గ విస్తరణలో బెర్త్‌పై ఆశలు పెట్టుకున్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తనకు హోంశాఖ అంటే చాలా ఇష్టమని చెప్పుకొచ్చారు. మంగళవారం అసెంబ్లీ సమావేశాలకు హాజరైన ఆయన అసెంబ్లీలోమంత్రివర్గ విస్తరణ అంశంపై మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మంత్రి పదవి వస్తుందనే అనుకుంటున్నా. సామర్థ్యాన్ని బట్టి మంత్రులను ఎంపిక చేయాలి. భువనగిరి పార్లమెంట్ బాధ్యతలు ఇస్తే సమర్థవంతంగా నిర్వహించా. ఏ పదవి వచ్చినా సమర్థవంతంగా నిర్వహిస్తా, ప్రజల పక్షాన నిలబడతా అని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వెల్లడించారు.రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణపై ఈనెల 24న ఢిల్లీలో సీరియస్‌గానే కేబినెట్ విస్తరణపై చర్చ జరిగినట్లు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి వెల్లడించారు. అయితే తనకు ఇప్పటివరకు ఢిల్లీ నుంచి ఫోన్ రాలేదు అని చెప్పుకొచ్చారు. తెలంగాణలో మంత్రి వర్గ విస్తరణకు కాంగ్రెస్ అధిష్టానం అమోద ముద్ర వేసినట్టు తెలుస్తోంది. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పెద్దలు మంత్రి వర్గ విస్తరణకు సానుకూల సంకేతాలు ఇచ్చినట్టు తెలుస్తోంది అని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వెల్లడించారు. ఇకపోతే ప్రస్తుతం జరగబోయే మంత్రివర్గ విస్తరణలో కనీసం నలుగురికి మంత్రి పదవులు దక్కే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇకపోతే భారీగా ఆశావాహులు సైతం భారీ సంఖ్యలో ఉన్నారు. ఆశావాహుల జాబితాలో మంత్రి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఉన్నట్లు తెలుస్తోంది. మంత్రి పదవులతో పాటు డిప్యూటీ స్పీకర్, చీఫ్ విప్ పదవులను సైతం భర్తీ చేయనున్నట్లు తెలుస్తోంది.తెలంగాణ కేబినెట్ విస్తరణకు రంగం సిద్ధమైందా? గత కొంతకాలంగా కేబినెట్ విస్తరణపై అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఆశావాహులు సైతం అదిగో ఇదిగో అంటూ కేబినెట్ విస్తరణపై దోబూచులాడుతున్న కాంగ్రెస్ హైకమాండ్ ఇక విస్తరణకు ముహూర్తం ఖరారు చేసిందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. తెలంగాణలో కేబినెట్ విస్తరణకు సీఎం రేవంత్ రెడ్డితోపాటు కాంగ్రెస్ హైకమాండ్ సైతం దృష్టి సారించినట్లు తెలుస్తోంది. కేబినెట్ విస్తరణ తథ్యం అంటూ ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో హైకమాండ్ నుంచి సీఎం రేవంత్ రెడ్డితోపాటు పలువురుకి పిలుపు రావడం చర్చనీయాంశంగా మారింది. సీఎం రేవంత్ రెడ్డితోపాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు పిలుపువచ్చింది. ఈ క్రమంలో సోమవారం మధ్యాహ్నం ఢిల్లీ వెళ్లిన సంగతి తెలిసిందే. 2023 డిసెంబర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు దీరింది. అప్పటి నుంచి ఖాళీగా ఉన్న 6 బెర్తులను మాత్రం పూర్తి చేయడం లేదు. అదిగో మంత్రివర్గ విస్తరణ ఇదిగో మంత్రివర్గ విస్తరణ అంటూ లీవులు వస్తున్నాయే తప్ప ఏడాది దాటేసినా ఇప్పటికీ విస్తరణ జరగడం లేదు. అయితే మంత్రివర్గ విస్తరణ ఇప్పటికే ఆలస్యమైందని, సాధ్యమైనంత త్వరగా చేపట్టాలని కాంగ్రెస్ భావిస్తోంది. ఈ క్రమంలో అధిష్టానంపై ఒత్తిడి పెంచడంతో అక్కడ కూడా కదలికలు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో మంత్రివర్గ విస్తరణ విషయంలో హైకమాండ్ ఓ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. అయితే సీఎం రేవంత్ రెడ్డి సిద్ధం చేసిన మంత్రుల జాబితాకు హైకమాండ్ సైతం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. అయితే ఈసారి నలుగురు మంత్రులకు..డిప్యూటీ స్పీకర్, చీఫ్ విప్‌ల నియామకాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది.

**ఆశావాహులు వీరే..**మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, బోధన్ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే బలూ నాయక్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మంత్రి పదవి ఆశిస్తున్న జాబితాలో ఉన్నారు. వీరంతా ఎవరికి వారు తమకే పదవి లభిస్తుందనే ధీమాలో ఉన్నారు. వీరితోపాటు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి సీనియర్ నాయకుడు ప్రేమ్ సాగర్ రావు, మరోవైపు వివేక్, వినోద్ సోదరులు సైతం మంత్రి పదవి రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఎవరికి వారు లాబీయింగ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మంత్రి వర్గవిస్తరణపై ఆశలు పెట్టుకున్నారు. జిల్లాలోనే సీనియర్ ఎమ్మెల్యే కావడం... వైఎస్ఆర్ హయాంలోనే మంత్రిగా పనిచేసిన అనుభవం ఉండటంతో తనకు ఈసారి మంత్రివర్గంలో చోటు ఖాయంగా భావిస్తున్నారు.

ప్రజాభూమి



# పట్టణ ప్రాంతాల్లో మంచినీటి సమస్య లేకుండా చర్యలు

### నీటి సరఫరాలపై గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేశాం

### అన్ని బోర్లు పనిచేసేలా చర్యలు తీసుకున్నాం

### మున్సిపాల్టీలు, కార్పొరేషన్లలో నీటిసరఫరాపై కలెక్టర్లు దృష్టి పెట్టాలి

### పురపాలకశాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:

రాష్ట్రంలోని అన్ని మున్సిపాల్టీలు, కార్పొరేషన్లలో ఎక్కడా కూడా మంచినీటి సమస్య తలెత్తకుండా అన్నిరకాల ఏర్పాట్లు చేశామని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ తెలిపారు. జిల్లా కలెక్టర్లు మున్సిపాల్టీలు, నగరాల్లో మంచినీటి సమస్యలపై దృష్టి సారించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ల సదస్సులో భాగంగా ఆయన పట్టణ ప్రాంతాల్లో వేసవిలో మంచినీటి సరఫరాకు సంబంధించి తీసుకుంటున్నచర్యల గురించి వివరించారు. రాష్ట్రంలోని మొత్తం 123 యూఎల్‌బీల్లో కేవలం మూడు చోట్ల మాత్రమే మూడు రోజులకు ఒకసారి మంచినీరు సరఫరా చేస్తున్నామని అక్కడ కూడా పరిస్థితి మరింత మెరుగుపరిచేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పట్టణ ప్రాంతాల్లోని అన్ని సమ్మర్ స్టోరేజీ ట్యాంకులను నీళ్లతో నింపుతున్నామని, ఎక్కడైనా మంచినీటి సమస్యలు తలెత్తితే అవసరమైన చోట్ల అద్దె వాహనాల ద్వారా కూడా నీళ్లు సరఫరా చేస్తామన్నారు. వేసవిలో ఎక్కడా కూడా పట్టణ ప్రాంత ప్రజలకు మంచినీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. యుఎల్బీ స్థాయిలో వాటర్ సప్లే గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే పురమిత్ర యాప్‌ను అందుబాటులోకి తెచ్చామని ప్రజలు తమకు ఎక్కడైనా మంచినీటి సమస్యలు తలెత్తితే అక్కడ ఆ సమస్య తక్షణం పరిష్కించేలా ఏర్పాట్లు చేశామని, క్షేత్రస్థాయిలో ఆ విధంగా యంత్రాంగం పనిచేసేలా జిల్లా కలెక్టర్లు సహకరించాలన్నారు. 2028కల్లా పట్టణ ప్రాంతాల్లోఇంటింటికీ కుళాయి ద్వారా మంచినీరు అందించాలన్నది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పమని, ఈ లక్ష్య సాధనకు జిల్లా కలెక్టర్లు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. రూ.17,573 కోట్ల వ్యయంతో వివిధ పథకాల రూపంలో దీనికోసం పనులు జరుగుతున్నాయని, ఈ పనులు వేగవంతం చేసేలా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలన్నారు.

**పంచాయతీల్లో నీటి సమస్య రాకుండా ఏర్పాట్లు : శశిభూషణ్**

పంచాయతీల్లో కూడా మంచినీటి సమస్యలు తలెత్తకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేశామని పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ తెలిపారు. కరవు ప్రభావిత ప్రాంతాల్లో కూడా ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. పంచాయతీల్లో బోరు పంపులు అన్నీ పనిచేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 26 జిల్లాల్లోని పంచాయతీల్లో 1,47,188 హ్యాండ్ పంపులున్నాయని వీటిలో కేవలం 693 మాత్రమే పనిచేయడం లేదని వాటిని కూడా యుద్ధ ప్రాతిపదికన రిపేర్లు చేస్తున్నామని తెలిపారు.

# క్రీడలతో అత్యున్నత గౌరవం-శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

క్రీడల్లో అత్యుత్తమంగా రాణించే క్రీడాకారులందరికీ ప్రపంచంలోనే అత్యున్నత గౌరవం దక్కుతుందని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. విజయవాడలోని పి.బి.సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఫిజికల్ ఎడ్యుకేషన్, స్పోర్ట్స్ సైన్స్ డిపార్టుమెంట్లు సంయుక్తంగా నిర్వహించిన 50వ క్రీడా వార్షికోత్సవానికి మంగళవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రీడాకారులనుద్దేశించి ఆయన ప్రసంగించారు. క్రమశిక్షణ కలిగిన విద్యాసంస్థగా పి.బి.సిద్ధార్థ కళాశాల ప్రసిద్ధి చెందిందని, స్పోర్ట్స్ కోటా కింద 25 ఫ్రీ సీట్లు కేటాయించడం హర్షించదగ్గ విషయమన్నారు. క్రీడలకు కళాశాల యాజమాన్యం ఇస్తున్న ప్రాధాన్యం, ప్రోత్సాహం ఎనలేనిదని కొనియాడారు. క్రీడాభివృద్ధికి కృషి చేస్తున్న సిద్ధార్థ విద్యాసంస్థను మిగిలిన కళాశాలలు కూడా ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా క్రీడాకారులకు గెలుపోటములు సర్వసాధారణమని, క్రీడాస్ఫూర్తితో ముందుకెళ్లాలని వివరించారు. క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం కూడా అధిక ప్రాధాన్యతనిస్తుందన్నారు. దానిలోభాగంగానే దేశంలోనే అత్యుత్తమంగా ఏపీ స్పోర్ట్స్ పాలసీని రూపొందించామన్నారు. క్రీడా ప్రోత్సాహకాల పెంపు, స్పోర్ట్స్ కోటా 2శాతం నుంచి 3శాతానికి పెంచిన ఘనత సీఎం నారా చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. అలాగే జాతీయస్థాయిలో రాణించిన క్రీడాకారులకు యూనిఫాం ఉద్యోగాల్లో కొలువులకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. అనంతరం ప్రత్యేక ఆహ్వానితులైన అంతర్జాతీయ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి తరిమి సూర్యచరిష్మా మాట్లాడుతూ క్రీడల్లో రాణించడం కష్టమైనప్పటికీ ఇష్టంగా భావించి ముందుకెళ్తే విజయం సాధ్యమన్నారు. ఈ అవకాశాన్ని కల్పించిన కళాశాల యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ మేకా రమేష్ మాట్లాడుతూ క్రీడల్లో ప్రాక్టీస్ అనేది అనునిత్య ప్రక్రియన్నారు. తద్వారా క్రీడాకారులకు క్రమశిక్షణ అలవడటంతోపాటు గుర్తింపు, గౌరవం లభిస్తుందన్నారు. అనంతరం ఆయన చేతుల మీదుగా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. సందర్భంగా శాప్ ఛైర్మన్‌కు కళాశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలియజేస్తూ దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రెసిడెంట్ ఎమ్.రాజయ్య, సిద్ధార్థ జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ సీహెచ్.వెంకటేశ్వర్లు, ఫిజికల్ ఎడ్యుకేషన్ హెచ్‌ఓడీ టి.వి.బాలకృష్ణా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

శాప్ ఛైర్మన్‌ను కలిసిన జూడో క్రీడాకారులు..

విజయవాడలోని శాప్ కార్యాలయంలో శాప్ ఛైర్మన్ రవినాయుడుని జూడో క్రీడాకారులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా క్రీడాకారులు మాట్లాడుతూ ఈనెల 15,16వ తేదీల్లో జరిగిన స్టేట్ మీట్‌లో ప్రతిభ కనబరిచి జూనియర్ నేషనల్ పోటీలకు ఎంపికయ్యామన్నారు. ఈనెల 28 నుంచి 31వ తేదీ వరకూ డెహ్రాడూన్‌లో జరిగే జూడో జూనియర్ నేషనల్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొననున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా వారిని అభినందిస్తూ ఏపీకి అత్యధిక పతకాలు సాధించిపెట్టాలని బాలబాలికల టీమ్‌లను ప్రోత్సహించారు.

# సేవలపై సంతృప్తి స్థాయి పెరిగేందుకు కృషి చేయాలి

### ఎక్కడెక్కడ వెనెకబడ్డామో తెలుసుకుని అక్కడ పరిస్థితులు మెరుగయ్యేలా చేయాలి

### కలెక్టర్లకు సమాచార పౌరసంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా సూచన

### పీపుల్స్ పెర్‌సెప్షన్స్‌పై కలెక్టర్ల సదస్సులో ప్రజెంటేషన్

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:

ప్రభుత్వం చేపడుతున్న పలు కార్యక్రమాలపై ప్రజల్లో మరింత సంతృప్తి స్థాయి పెంచేలా జిల్లాల్లో యంత్రాంగం పనిచేయాలని ఆ దిశగా జిల్లా కలెక్టర్లు కృషి చేయాలని రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా అన్నారు. సచివాలయంలో జరిగిన జిల్లా కలెక్టర్ల సదస్సులో ఆయన పీపుల్స్ పెర్సెప్షన్ పైన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఆసుపత్రుల్లో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండటం లాంటి అంశాల్లో ఇంకా సంతృప్తి పెరగాల్సిన అవసరముందన్నారు. గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ గతంలోకంటే ప్రస్తుతం మెరుగైందని, అయితే అది మరింత మెరుగుపడాల్సి ఉందన్నారు. ఆర్టీసీ సేవలు, ఇసుక లభ్యత, శాంతి భద్రతలు క్రైమ్ అగైనెస్ట్ ఉమెన్ తదితర అంశాలపై ఐవీఆర్ ఎస్ సర్వే ద్వారా సేకరించిన ప్రజా సంతృప్తి స్థాయిపైన ఆయన ముఖ్యమంత్రికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లా కలెక్టర్లందరికీ ఏఏ ప్రాంతంలో ఆయా కార్యక్రమం పూర్తి స్థాయిలో జరగలేదు, ఎక్కడ ఇంకా మెరుగు పడాల్సి ఉందనే వివరాలు అందజేస్తున్నామని, జిల్లా కలెక్టర్లు ఆయా కార్యక్రమాల అమలులో ఎక్కడ వెనుకబడి ఉన్నామో మదింపు వేసుకుని వాటిని మెరుగుపరచడానికి కృషి చేయాలని కోరారు.

# చేనేతలకు 365 రోజుల పనే లక్ష్యం:బీ రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత

**చేనేతలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం**
**త్వరలో మరిన్ని చేనేత ఎగ్జిబిషన్లు**
**ఎగ్జిబిషన్ల ఏర్పాటుతో చేనేత వస్త్రాల అమ్మకాలు పెరిగాయన్న మంత్రి**
**మంత్రి సవితకు నేతన్నల ధన్యవాదాలు**
**ఎగ్జిబిషన్ల నిర్వహణతో రోజూ మాకు పని దొరుకుతోందని వెల్లడి**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ :



నేతన్నలకు 365 రోజుల పాటు పని కల్పించడంతో పాటు చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ సదుపాయం కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకోసం మరిన్ని ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయనున్నామని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. నగరంలోని ఓ కల్యాణమండపంలో చేనేత వస్త్ర ప్రదర్శన, అమ్మకాల స్టాళ్లను మంగళవారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేకరులతో మాట్లాడారు. చేనేత వస్త్రాల అమ్మకాల కోసం రాష్ట్రంలోని అన్ని ప్రధాన నగరాల్లోనూ ఎగ్జిబిషన్లు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా రాబోయే ఉగాది సంబరాల నేపథ్యంలో విజయవాడలో చేనేత ఎగ్జిబిషన్ ను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ ఎగ్జిబిషన్ లో రాష్ట్రానికి చెందిన పొందూరు, ఉప్పాడ, అంగర, పులగర్త, బందరు, మంగళగిరిచీరలు మరియు డ్రెస్ మెటీరియల్స్ చీరాల చీరలు మరియు డ్రెస్ మెటీరియల్స్ వెంకటగిరి,ధర్మవరం మదనపల్లి ఏమిగనూరు, గద్వాల్, కంచిపురం, పోచంపల్లి శారీల స్టాళ్లతో పాటు తెలంగాణ, తమిళనాడు, పశ్చిమబెంగాల్, జమ్మూ కశ్మీర్, బీహార్, జార?ండ్, ఉత్తరప్రదేశ్ కు చెందిన నేతన్నలు 89 స్టాళ్లు ఏర్పాటు చేశారన్నారు. ఎగ్జిబిషన్ లో పాల్గొన్న నేతన్నలందరికీ ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పిస్తున్నామన్నారు.

**నేతన్నలకు ఇచ్చిన హామీల అమలు**

నేతన్నలకు 365 రోజుల పాటు పని కల్పించాలన్న లక్ష్యంతో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చేనేతలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని మంత్రి సవిత వెల్లడించారు. సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ హామీ ఇచ్చిన విధంగా మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేస్తున్నామన్నారు. నూలుపై 15 శాతం సబ్సిడీ అందజేస్తున్నామన్నారు. ఆధునిక పని ముట్లను 90 శాతం సబ్సిడీ చేనేతలకు సరఫరా చేస్తున్నామన్నారు. ముడి సరకులు కూడా సబ్సిడీపై అందజేస్తున్నామన్నారు. త్రిఫ్ట్ పథకంలో ప్రభుత్వం వాటాను 8 నుంచి 16 శాతానికి పెంచామన్నారు. గత ఏడాది 10 క్లస్టర్లు ఏర్పాటు చేశామన్నారు. జగన్ ప్రభుత్వం తొమ్మిది పర్యాయాలు విద్యుత్ ఛార్జీలు పెంచి, చేనేతలపై అధిక భారం మోపిందని మండిపడ్డారు.

త్వరలో మరిన్ని ఎగ్జిబిషనన్లు

చేనేత వస్త్రాలకు మరింత మార్కెట్ సదుపాయం కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగా రానున్న రోజుల్లో మరిన్ని ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయనున్నామని మంత్రి సవిత తెలిపారు. రాబోయే తెలుగు సంవత్సర పండగను దృష్ట్యా ప్రజలందరూ సంప్రదాయానికి ప్రాధాన్యమిస్తూ చేనేత వస్త్రాలు ధరించాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు.

**రోజూ మాకు పని దొరుకుతోంది : నేతన్నల హర్షం**

అనంతరం చేనేత వస్త్రాలు, హ్యాండీ క్రాఫ్ట్ స్టాళ్లను సందర్శించారు. ఏ రాష్ట్రం నుంచి వచ్చారు...ఏయే వస్త్రాలు అమ్మకాలకు పెట్టారు..? అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు చేనేత కార్మికులు... మంత్రి సవితతో మాట్లాడుతూ, తరుచూ ఎగ్జిబిషన్లు నిర్వహించడంపై ధన్యవాదాలు తెలిపారు. ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయడం వల్ల చేనేత వస్త్రాల అమ్మకాలు పెరిగాయని, రోజూ పని దొరుకుతోందని, దీంతో తమకు ఆదాయం పెరిగిందని స్టాళ్ల నిర్వాహకులు ఆనందం వెలిబుచ్చారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి తమకు మంచి రోజులు ప్రారంభమయ్యాయని నేతన్నలు ఆనందం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు వీరంకి వెంకట గురుమూర్తి, అబద్ధయ్య, పలువురు డైరెక్టర్లు, రాష్ట్ర చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి, జాయింట్ డైరెక్టర్ కన్నబాబు, ఆప్కో జీఎం రాజారావు, తదితరులు పాల్గొన్నారు.

# 31 లోపు ఆస్థి పన్ను బకాయిలు చెల్లించండి- వడ్డీలో 50 శాతం రాయితీని పొందండి

**అనురాధ, అడిషనల్ డైరక్టర్, పురపాలక శాఖ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

ఆస్థి పన్ను బకాయిలు ఈ నెల 31 లోపు చెల్లించాలని, గడువు లోపు ఒకే సారి ఏకమొత్తంలో చెల్లించిన వారికి వడ్డీలో 50 శాతం రాయితీని కల్పిస్తున్నట్లు పురపాలక శాఖ అడిషినల్ డైరక్టర్ సి. అనురాధ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని పురపాలక సంఘాలు, నగరపాలక సంస్థల్లో ఇంటిపన్ను, ఖాళీ స్థలాలపై పన్నులు సకాలంలో అనగా మొదటి అర్ధ సంవత్సరానికి జూన్, రెండవ అర్ధసంవత్సరానికి డిసెంబర్ లోపు పన్ను చెల్లించని వారు 2శాతం వడ్డీ తో చెల్లించాల్సి ఉంటుందన్నారు. అయితే పన్ను చెల్లింపుదారుల నుండి వచ్చిన విజ్ఞప్తుల మేరకు, పురపాలక సంఘాలలో పేరుకుపోయిన పన్ను బకాయిల వసూళ్లు మెరుగుపరుచుటకు, ఆస్థి పన్ను, ఖాళీ స్థలంపై పన్నులు ఈ నెల 31లోపు ఏకమొత్తంలో ఒకే సారి చెల్లించిన వారికి వడ్డీపై 50 శాతం రాయితీ అందిస్తున్నట్లు తెలిపారు. కావున పన్ను చెల్లింపుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# గిరిజన గ్రామమైన ప్రత్తిపాడు మండలం వంతాడ గ్రామ గిరిజన గోడు వినండి...ఐ టి డి ఏ పి.ఓ సారు

ప్రజా భూమి ప్రతినిధి రంపచోడవరం







రంపచోడవరం ఐ టి డి ఏ కార్యాలయం వద్ద సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో వంతాడ గ్రామ గిరిజనులు సాగులో ఉన్న కొండపోడు భూములకు పట్టాల మంజూరు చేయాలని నిరసన మంగళవారం కార్యక్రమం చేసారు . గత ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ప్రస్తుత కాకినాడ జిల్లాప్రత్తిపాడు మండలం ఈ.గోకవరం పంచాయతీ వంతాడ గ్రామంలో ఆదివాసి గిరిజన కొండదొర కులము కి చెందిన చెందిన 83 కుటుంబాలు నివసిస్తున్నాయి. ఏలేశ్వరం రేంజ్ లింగంపర్తి సెక్షన్ లింగంపర్తి బీటు. కంపార్ట్మెంట్, నెంబర్ 589 లోఒక్కొక్క గిరిజన కుటుంబాలు.2 లేక,3 ఎకరాలు చొప్పున జీడి మామిడి తోటలు వేసుకుని. 40 సంవత్సరాల నుండి సాగు చేసుకుంటూ అదే జీవనాధారంగా చేసుకుని జీవిస్తున్నారు వారికి గ్రామంలో అభివృద్ధి పనులు గాని జాతి ఉపాధి హామీ పనులు గాని ఏటువంటి కూడా ఉండవు వారు పూర్వం నుండి ఎత్తైన నాగులకొండ పర్వతం మీదనే జీవనం సాగిస్తూ ఉంటారు.. జనాభా 500 మంది వరకు జీవిస్తారు 150 గిరిజన షెడ్యూల్ తెగకు చెందిన జాతివారే కొండ దొర,కులమునకు చెందిన వారే జీవిస్తారు వాంతాడ గ్రామంలో కోట్లాది వేలరూపాయల కనీజాసంపద. దళారులు దోసుకుపోతున్నారూ . వాళ్ల బతుకుల మాత్రం నిజంగా అడవిలో ఎండిన పుల్లలు కాల్చుకుని అమ్ముకోవడం తప్ప మరో మార్గం లేదు. కొంతమంది రాజకీయ పెద్దలు వీళ్ళ సాగులో ఉన్న కొండ పోడు భూములకు.పట్టాలు మంజూరు కానివ్వకుండా. ప్రభుత్వ అధికారులకు అడ్డు పెడుతూ గిరిజనుల హక్కులను అణిచి వేస్తూ నేటికీ కూడా వంతాడ గ్రామ గిరిజనులకు హక్కులు లేకుండా చేశారు ఆ గ్రామంలో నీటి సదుపాయం లేదు హెల్త్ ఆసుపత్రి లేదు బయటకు రావడానికి ఏలేశ్వరంకు వెళ్ళుటకు

కొండ తిమ్మాపురం వరకు గతంలోవేసిన రోడ్డు మంజూరు అయినప్పటికీ రోడ్డు పూర్తి అవకుండా. బిల్లులు చేసుకుని ఆ సొమ్ముని మింగేశారు రోడ్డు మాత్రం వెయ్యలేదు రాళ్ల ఇబ్బందులతో ప్రమాదంగానే నడుస్తూ గిరిజనులు క్రిందకుదిగుతు ప్రమాదాల గురవు తున్నారుకావున గిరిజనుల సాగులోఉన్న కొండ పోడు భూములకు పట్టాలు మంజూరు చేయాలని ప్రమాదకరంగా ఉండాలని తవ్వుతున్న ఆంధ్రామైనింగ్ తవ్వకాలను నిలుపుదల చేయాలని కోరుతూ వంతాడ గ్రామ గిరిజనులు మండల తాసిల్దార్ ప్రత్తిపాడు వారికి వినతిపత్రం ఇచ్చి. తమ డిమాండ్లను కోరడమైనది ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా ఆర్గనైజేషన్ కమిటీ కార్యదర్శి కోసిరెడ్డి గణేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గిరిజన సంఘం రంపచోడవరం డివిజన్ .నాయకులు సోమల కుశ ల నాగులపల్లి అర్జునుడు వంతాడ గ్రామగిరిజన సంఘం నాయకులు ఉల్లి తాతారావు కూడే రాఘవ మాతే దుర్గ బాబు ఉల్లి లవకుశల మాతే లోవరాజు ఈరటచంటిబాబు మాతే లవకుశల కూడే రెడ్డి బాబు కూడే లోవరాజు ఉల్లిలక్ష్మి. కోటిపల్లి కొండమ్మ తదితరులు పాల్గొన్నారు మా డిమాండ్స్ ఈ విదంగా ఉన్నాయి.పూర్వం 2000 సంవత్సరం నుండి సాగులో ఉన్న జీడి మామిడి కొండ పోడు.భూములకు సర్వే చేసి ఆర్ ఎఫ్ ఆర్ పట్టాల మంజూరు చెయ్యాలి. నాగుల కొండపై పచ్చని చెట్లను నరికి ప్రజలకు ఇబ్బందిగా ఉన్న ఆంధ్రు మినరల్ ఎర్ర మట్టి మైనింగ్ లీజులు రద్దు చేయాలని గతంలో వంతడ గ్రామంనుండి, కొండ తిమ్మాపురం వరకు వేసిన రోడ్డు సరి చెయ్యాలి వంతాడ గ్రామంలో హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయాలి వంతాడు గ్రామంలో త్రాగునీరు. సీసీ రోడ్లు నిర్మాణం చేపట్టా లి . అచ్చట గిరిజనులకు జాతీయ ఉపాధి హామీ పథకంలో. పనులు కల్పించాలి కాకినాడ జిల్లాలో గిరిజనుల సమస్యలను చెప్పుకోవడానికి. గతంలో ఉండేలా శంఖవరం మండలం ముఖ్య కేంద్రంలో ఐటీడీఏ ప్రాజెక్ట్ ఉప శాఖ అధికారిని నియమించాలి. మా గ్రామంలో నాటు సారా వ్యాపారాన్ని అరికట్టాలన్నారు.

# ఎస్సీల అభివృద్దే కూటమి ప్రభుత్వ విధానం..ఉండవల్లి శ్రీదేవి

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం:



రాష్ట్ర ప్రభుత్వం ఎస్. సీ.ల సంక్షేమం కోసం ఎస్.సి. సబ్ ప్లాన్ నిధులు 341 కోట్ల రూపాయల బడ్జెట్ను కేటాయించిందని, వచ్చే ఏప్రిల్ మాసం మొదటి వారంలో వివిధ పథకాలు ప్రకటిస్తామని రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ చైర్పర్సన్ ఉండవల్లి శ్రీదేవి వెల్లడించారు.

మంగళవారం మధ్యాహ్నం వారు తొలిసారిగా మచిలీపట్నం ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంకు చేరుకోగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ షాహిద్ బాబు వారీ కార్యాలయపు సిబ్బంది, ఎస్.సి. సంఘాల నాయకులు ఘనంగా స్వాగతం పలికి మర్యాదపూర్వకంగా పూల మొక్కలు అందజేసి శాలువలతో సన్మానించారు.తొలుత చైర్పర్సన్ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. జోహార్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రాం అంటూ నినాదాలు చేశారు అనంతరం చైర్ పర్సన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వారి కార్యాలయం సిబ్బందితో సమావేశమై ఎస్సీ కార్పొరేషన్ కార్యకలాపాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.తదనంతరం చైర్పర్సన్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ కులాల సంక్షేమం కోసం ముఖ్యంగా విద్య, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అనేక పథకాలను అమలు చేయనుందన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భావజాలంతో షెడ్యూల్ కులాల వారిని ఆర్థికంగా సామాజికంగా ఎదిగేందుకు అన్ని విధాలా కృషి చేస్తామన్నారు. కృష్ణాజిల్లాలో షాపింగ్ కాంప్లెక్స్ లో ఉన్నతి పథకం భూమి కొనుగోలు పథకం తదితర పథకాల స్థితిగతులను తెలుసుకునేందుకు వచ్చామన్నారుగత ఐదేళ్లలో ఎస్. సి. సబ్ ప్లాన్ నిధులు ఏమీ లేవని అవి పక్కదారి పట్టి, ఎలాంటి సబ్సిడీ పథకాలు అమలు కాలేదన్నారు.ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఈ ఆర్థిక సంవత్సరంలో 341 కోట్ల రూపాయలను బడ్జెట్ను కేటాయించిందని, సబ్ ప్లాన్ నిధులు త్వరలో విడుదలవుతాయన్నారు

ఉపాధి పథకం కింద 10 లక్షల రూపాయల లోపు స్విఫ్ట్ లేదా డిసైర్ కార్లను నిరుద్యోగ యువతీ యువకులకు అందజేయాలని ప్రతిపాదించామన్నారు. అలాగే 4 వేల ఆటోలను కూడా మంజూరుచేస్తామన్నారు. ఇందులో కేంద్ర ప్రభుత్వం 1లక్ష రూపాయలు, రాష్ట్ర ప్రభుత్వం 50 వేల రూపాయలు నేరుగా సబ్సిడీ అందిస్తోందన్నారు. లబ్ధిదారులు కేవలం 15 వేల రూపాయలు చందా కడితే చాలని మిగతా మొత్తం బ్యాంకు రుణంగా అందజేస్తుందన్నారు.గత ఐదేళ్లలో ఎస్సీలు అభివృద్ధి చెందాలంటే ఏ ఒక్క పథకం లేదన్నారు. కార్లు కొనుగోలు చేశాక ఓలా, మాక్స్ వంటి వాటికి బాడుగకు వినియోగించవచ్చన్నారు. 5 కోట్ల రూపాయలతో ఒక కంపోనెంట్ తెచ్చామని అందులో 5 కంపోనెంట్స్ ఉన్నాయని నిరుద్యోగ యువతీ యువకులకు కార్లను నడపడంలో శిక్షణ ఇప్పించి లైసెన్సులు కూడా వచ్చేలా చేస్తామన్నారు. డిజిటల్ మార్కెటింగ్, పూల అలంకరణ, ఫార్మసిస్టు, 25 లక్షల రూపాయల వ్యయంతో విద్యుత్ వాహనాల చార్జింగ్ పాయింట్లు విజయవాడ, విశాఖపట్నం,తిరుపతి వంటి పట్టణాలలో ఏర్పాటు అయ్యేలా చూస్తామన్నారు. షెడ్యూల్ కులాల వర్గీకరణ ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. వర్గీకరణ కోసం ఆయన ఎంతగానో కృషి చేశారని సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాలను ఏబీసీ కేటగిరీలుగా వర్గీకరించిందన్నారు.ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని 1989లో నుంచి ఉందని ఆ చట్టాన్ని గత ఐదేళ్లలో గత ప్రభుత్వం ఫాస్ట్ ట్రాక్ లో పెట్టి గట్టిగా అమలు చేసి ఉంటే అత్యాచారాలు నిరోధించే అవకాశం ఉండేది అన్నారుకృష్ణా జిల్లాలోని ఎస్ ఎన్ గొల్లపాలెం లో 2017-18 సంవత్సరంలో భూమి కొనుగోలు పథకం కింద 25 ఎకరాలను సేకరించి 32 మంది లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు.జిల్లాలో ఉన్నతి పథకం కింద 2.10 కోట్ల రూపాయల వ్యయంతో 152 యూనిట్లను మంజూరు చేసిందని అందులో కృష్ణా జిల్లాలో 70 యూనిట్లు, ఎన్టీఆర్ జిల్లాలో 82 యూనిట్లు ఉన్నాయన్నారు. అందులో 50వేల రూపాయలను లబ్ధిదారులకు నేరుగా సబ్సిడీ అందించామన్నారు.జిల్లాలో 26 షాపింగ్ కాంప్లెక్స్ లు ఉన్నాయని, అందులో 130 షాపులు ఉన్నాయని, వాటిలో 74 పనిచేస్తున్నాయని 56 పనిచేయడం లేదని, శిథిలావస్థలో ఉన్న షాపులను పునరుద్ధరించేందుకు 1.50 కోట్ల రూపాయల వ్యయంతో అంచనాలు సిద్ధం చేశారని త్వరలో తగిన చర్యలు తీసుకుంటామన్నారు.2014-19 లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఐదు సంవత్సరాల కాలంలో 7 లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ ఎస్సీల సంక్షేమం కోసం కేటాయించి అందులో 40 వేల కోట్ల రూపాయలను ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు ఇచ్చారన్నారు. గత వైసిపి ప్రభుత్వం 9.50 లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ను కేటాయించి 30 వేల కోట్ల రూపాయల సబ్ ప్లాన్ నిధులు ఇచ్చినట్లే ఇచ్చి పక్కదారి పట్టించారన్నారు.ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ వెంట ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ వాసం మునయ్య, పలువురు షెడ్యూల్ కులాల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## అసత్య ప్రచారాలు పైన గళ్ళ మెత్తిన ఎన్డీఏ కూటమి నాయకులు

ప్రజా భూమి, జీలుగుమిల్లి



అసత్య ప్రచారాలు చేస్తే ఊరుకునేది లేదని కూటమి నాయకులు స్థానిక మండల రెవెన్యూ అధికారి కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. గత 5 రోజుల క్రితం తాటకులగూడెం గ్రామంలో జరిగిన గంధం బోస్ అనే వ్యక్తి హత్య కి కూటమి నేతలపై వైసిపి శ్రేణులు చేసిన ఆరోపణలు ఖండించిన కూటమి నాయకులు. శాసన చట్టసభలలో పోలవరం నియోజకవర్గం సమస్యలపై గొంతెత్తుతూ తనదైన శైలిలో నియోజకవర్గాన్ని సంక్షేమం అభివృద్ధి మార్గాలలో తీసుకువెళ్తూ జన ఆదరణ పొందుతూ ఉన్నటువంటి డైనమిక్ లీడర్ పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మీద వైఎస్ఆర్సిపి నాయకులు వారి సాక్షి మీడియా చేస్తున్నటువంటి అసత్య ప్రచారాలను ఖండి స్తూ నేడు కూటమినేతలు సమావేశం అయ్యి ఖండించారు. కూటమి నేతలపై చేసిన ఆరోపణలు చేసిన వారి పై చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు . ఈ కార్యక్రమంలో ఏడు మండలాల జనసేన పార్టీ ప్రెసిడెంట్లు, బిజెపి నాయకులు, టిడిపి మండల ప్రెసిడెంట్, ఎన్డీఏకూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైకాపా నాయకులు అసత్య ప్రచారాలను ఖండించాలి
### బిజెపి జిల్లా కార్యదర్శి చాట్రాతి

ప్రజా భూమి, జీలుగుమిల్లి



ఇటీవల తాటి ఆకులగూడెంలో జరిగిన గంధం బోసు హత్యలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, మాజీ ఎంపీటీసీ, తెలుగుదేశం పార్టీ నాయకులు చిర్రి చిర్రి వెంకటేశ్వరరావు ప్రమేయం ఉందంటూ వైకాపా నాయకులు, వైకాపా సోషల్ మీడియా చేసిన అసత్య ప్రచారాలను ప్రతి ఒక్కరు ఖండించాలని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి చాట్రాతి ప్రసాద్ పేర్కొన్నారు. ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ వాస్తవాలు తెలియకుండా వైకాపా నాయకులు, ఆ పార్టీ సోషల్ మీడియా ఎమ్మెల్యే బాలరాజు పై, చిర్రి వెంకటేశ్వరరావు పై లేనిపోని నిందలు వేయడం సిగ్గుచేటు అన్నారు. ఇలాంటి అసత్య ప్రచారాలు చేసే వారిపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రసాద్ డిమాండ్ చేశారు. కక్షపూరిత రాజకీయాలతో కూటమి నాయకులపై బురద జల్లితే తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఇకనైనా వైకాపా నాయకులు విమర్శలు చేసే ముందు ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచించారు. బిజెపి మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబు, బిజెపి మండల గౌరవ అధ్యక్షులు కే ఎల్ వి ప్రసాద్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి, సుబ్బారెడ్డి, ఎన్ లక్ష్మణ్, ఉపాధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఖండించిన వారిలో ఉన్నారు.

## పాస్టర్ ప్రవీణ్ మరణంపై సమగ్ర దర్యాప్తు జరిపించాలి..
### వాస్తవాలేమిటో పోలీసులు నిగ్గుతేల్చాలి...
### దీనికి కూటమి ప్రభుత్వం భాధ్యత వహించాలి....
### మాజీ ఎంపీ మార్గాని భరత్

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం.




రాజమహేంద్రవరం కి చెందిన ప్రముఖ దైవజనుడు పాస్టర్ ప్రవీణ్ ప్రగడాల మరణం పై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నందున పూర్తి స్థాయి దర్యాప్తు జరిపి వాస్తవాలేమిటో నిగ్గు తేల్చాలని మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ డిమాండ్ చేసారు. పాస్టర్ మరణం ప్రమాదమని కొందరు, అనుమాస్పదంగా ఉందని మరికొందరు పేర్కొంటున్న నేపథ్యంలో వాస్తవాలేమిటో పోలీసులు సమగ్ర దర్యాప్తులో తేల్చాలని ఆయన కోరారు. ప్రవీణ్ పగడాల భౌతిక కాయానికి పోస్ట్ మార్టం కోసం రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రి దగ్గరకు తీసుకు రావడంతో పెద్దఎత్తున జనం అక్కడికి చేరుకున్నారు. మంగళవారం సాయంత్రం భరత్ అక్కడకు వెళ్ళి వివరాలు తెలుసుకున్నారు. ఈసందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ తనకు ప్రాణహాని ఉందని వారం రోజుల క్రితం సోషల్ మీడియాలో పాస్టర్ ప్రవీణ్ ఒక పోస్టు పెట్టారని ఇక్కడవాళ్ళు చెబుతున్నారని ఆయన అన్నారు. ఒక మంచి పాస్టర్ అని అందరూ చెబుతున్నారని అందుకే ఇంతమంది క్రైస్తవ లోకం ఇక్కడకు వచ్చి జరిగిన అన్యాయం గురించి ప్రశ్నిస్తున్నారని భరత్ పేర్కొన్నారు. అయితే ఏదీ పూర్తిగా తెలీకుండా ఒక నిర్ధారణకు రాలేమని, అందుకే పోలీసులు దర్యాప్తు చేసి ప్రమాదమా, అనుమానాస్పద మరణమా అనేది తేల్చాల్సిన అవసరం ఉందన్నారు. పూర్తిస్థాయి దర్యాప్తు చేసి వాస్తవాలు, పూర్వాపరాలను వెలుగులోకి తేవాలని ఆయన డిమాండ్ చేసారు.

నల్లజర్ల మండలంలోని ఒక గ్రామంలో డా బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి రెండురోజుల క్రితం చెప్పుల దండ వేయడం శోచనీయమని భరత్ అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చినతరువాత క్రైస్తవ లోకంపైనా, దళితులపైనా జరుగుతున్న ఘటనలు చూస్తుంటే దీనివెనుక ఎవరున్నారు, ఎవరు చేయిస్తున్నారు అనేది ప్రజలు గమనించాలన్నారు. ప్రభుత్వం ఖచ్చితంగా ఇలాంటి ఘటనలపై బాధ్యత వహించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని భరత్ డిమాండ్ చేసారు. పోలీసు డిపార్ట్ మెంట్ కూడా ఇలాంటి ఘటనలపై స్పందించి, తక్షణం తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఎవరూ కూడా విద్వేషాలు రెచ్చగొట్టడం మంచి పద్ధతి కాదని, అన్ని మతాలకు గౌరవం ఇవ్వాలని, మతసామరస్యంతో ఉండాలని భరత్ స్పష్టంచేసారు.

## క్షయ వ్యాధి నీ గుర్తించ లేదో జీవితాలు నిర్వీర్యమే
### అవగాహనా తోనే ప్రజలలో చైతన్యం.
### పెరుగుతున్న వ్యాధిగ్రాస్తులు...ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ




చాపకింది నీరులా వ్యాపిస్తున్న టీబి(క్షయ)వ్యాధి ముందుగానే గుర్తించకపోతే మరో నిశబ్ద(మారణ విప్లవం )రావొచ్చు..అవగాహనా లేమితో ప్రతి సంవత్సరం మిలియన్ల సంఖ్యలో బాధితులు మరణిస్తున్నట్లు ప్రపంచ ఆరోగ్య శాఖ ఇటీవలే వెళ్ళడించింది. ఇందులో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉండే పేద,మధ్యతరగతి ప్రజలే ఉన్నట్లు ధ్రువీకరించారు. మరి ఆరోగ్య శాఖకు చెందిన వైద్యులు,కిందిస్తాయి సిబ్బంది,అనుభవజ్నులు ఎం చేస్తున్నట్లు? క్షయ వ్యాధి వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించడం కోసం ప్రతి సంవత్సరం మార్చి 24వ తేదీన ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవంగా జరుపుకుంటున్నాము. బాగానే ఉంది కానీ ఇది పూర్తి స్థాయిలో జరగడం లేదు కదా అసలు గ్రామీణ ప్రాంతాల్లో వ్యాధి గ్రాస్తులకు ఎంతవరకు సరైన కార్యక్రమాలు,సదస్సులు ఏర్పాటు చేస్తున్నారో వీరికే తెలియాలి. క్షయ వ్యాధి ఇది ఊపిరితిత్తులకు సంబంధింది. కానీ చర్మం నుంచి మెదడు వరకు శరీరంలో ఏ భాగానికైనా వచ్చే అవకాశం ఉంది. మనదేశంలో దీర్ఘకాలిక రోగాల్లో ప్రధానమైనది. మైకోబాక్టీరియా లేదా మైకో బ్యాక్టీరియం ట్యూబర్ క్యులోసిస్ అనే సూక్ష్మక్రిమి వల్ల ఇది వస్తుంది. క్షయవ్యాధి సోకని శరీరావయవాలు క్లోమం,థైరాయిడ్ గ్రంథి,జుట్టు.

ఈ వ్యాధి శ్వాసకోశాలను,ఊపిరితిత్తులను దెబ్బతీస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ( డబల్యా హెచ్ ఓ ) ప్రచురించిన ప్రపంచ టీబీ(టీబీ) నివేదిక ప్రకారం సుమారు 10 మిలియన్ల మంది క్షయవ్యాధితో బాధపడుతున్నారు. డబ్ల్యూ హెచ్ ఓ ప్రకారం క్షయ ప్రపంచంలోని అత్యంత ప్రాణాంతక అంటువ్యాధులలో ఒకటిగా మిగిలిపోయింది. చాలా మంది ప్రముఖులు టీబీ బాధితుల జాబితాలో ఉన్నారు.

## అంత పెద్ద ఎత్తున హెూమం జరిగిన ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు
### అంత ఆ దేవుని మహత్యమే ఓరుగంటి- నాగరాజు

ప్రజాభూమి, జీలుగుమిల్లి

ఓం నారాయణ ఆదినారాయణ శ్రీ స్వామి వారి కార్యక్రమాలు ములగలంపల్లిలో ఉదయం పూజా కార్యక్రమాలు అనంతరం అగ్నిగుండం పూజ పాదుకుల అభిషేకం బిక్షాటన అన్నదానం బాగా జరిగాయి ములగలంపల్లి 17వ ఆదినారాయణ భజన గురువులు ఓరుగంటి నాగరాజు అన్నారు. చివరిలో చిన్న అపశృతి జరిగింది. హెూమములో కొబ్బరికాయ పగిలి టిప్ టాప్ టెంటు పై చిన్న ముక్క పడింది. ఎండలు నష్టం విపరీతంగా ఉండడం టెంటు టార్బల్ సిల్క్ క్లాత్ లు అవడం వలన అంటుకొని రెండు టెంట్ లు డెకరేషన్ దగ్ధమైనాయి నష్టం జరిగింది. టిప్ టాప్ వారు ఎక్కువ గా నష్టం



జరిగిందని చెప్తున్నారు అయితే భగవంతుని నిర్ణయం ఎలా ఉందో మనకు తెలియదు ఎందుకు జరిగిందో అంతా స్వామి వారికే ఎరుక వారి దయవలన జరిగింది. మనుషులకు మాత్రం ఎవరికి ఎటువంటి చిన్న హాని కూడా జరగలేదు ఇది జరగడం వలన నాకు కొందరి స్వభావాలు మాత్రం బయటపడినవి అంత జరుగుతూ భక్తులు ఆర్పడానికి చాలా ప్రయత్నాలు చేశారు గాని రెండు నిమిషాలలో అంతా జరిగిపోయింది. అంతా బాగా జరిగినప్పుడు స్వామివారు, జరగకపోతే బయటివారు అనే విధంగా ఉండకుండా అందరూ సంయుక్తంగా ముందుకు వచ్చారు. ఫోన్ లో ఎలా జరిగిందని తెలిసి చాలా బాధను వ్యక్త పరుస్తూ నాకు ఓదార్పుగా చాలామంది ధైర్యం చెపుతూ ఉన్న కొందరు మిత్రులు ఫోన్ చేసి వివరాలను తెలుసుకుంటూ ధైర్యం పరోక్షంగా ప్రత్యక్షంగా ధైర్యం ఇచ్చిన మిత్రులందరికీ హృదయపూర్వక నమస్కారములు ఏదో జరగవలసింది ఈ విధంగా జరిగి మంచే జరిగింది భగవంతుని యొక్క లీల ఎవరికి తెలియదు కాబట్టి అంతా మన మంచికే భగవంతుని లేదా గుర్తించి ఆయన స్మరణ చేసుకోవడమే మన కర్తవ్యం ఇంత కార్యక్రమం జరిగితే భగవంతుడు రక్షించలేదని బాధపడవద్దు మనుషుల కు ఎటువంటి హాని జరగలేదు అంత సమాజ మంచి కోసం జరిగిందని అనుకోవాలని ఆయన అన్నారు.

## విజయవాడ బస్సు ఏర్పాటుకు మార్గం సుగమం

ప్రజాభూమి, వి.ఆర్.పురం.

రంపచోడవరం ఎమ్మెల్యే శిరీష దేవి చొరవతో కూనవరం. వి.ఆర్.పురం మండలాల ప్రజలు ఎప్పటినుంచో కోరుకుంటున్నా రేఖపల్లి టు విజయవాడ బస్సు ఏర్పాటుకు మార్గం సుగమం అయినట్టే కనిపిస్తుంది. మంగళవారం రేఖపల్లి సచివాలయంలో జడ్పీటీసీ వాళ్ళ రంగారెడ్డి. స్థానిక నాయకులు పెద్దలు ఆధ్వర్యంలో ఆర్. టి. సి. అధికారులు మంగళవారం సమావేశం నిర్వహించారు. విజయవాడ ఏపీఎస్ఆర్టీసీ డిపిడివో ఆదేశాల మేరకు మంగళవారం కూనవరం నుండి రేఖపల్లి వరకు రూట్ సర్వే ఏపీఎస్ఆర్టీసీ వారు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వివిధ పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు మాకు విజయవాడ నుండి రేకపల్లి వరకు బస్సు ఏర్పాటు చేయాలి విజయవాడ నుండి ఉదయం 11 గంటలకు ఒక బస్సు, రాత్రి 10:15 కు ఇంకో బస్సు రేఖపల్లి రావాలని, రేఖపల్లి నుండి ఉదయం ఏడు గంటలకు ఒక బస్సు. ఇంకో బస్సు రాత్రి 7:40 నిమిషాలకు ఒక బస్ సర్వీసు విజయవాడ వెళ్లాలని గ్రామస్తులు మరియు పెద్దలు ఆర్టీసీ వారిని కోరారు. దానికి వారు ఆర్టీసీ ఉన్నతాధికారులకు వివరించి సర్వీస్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఆర్టీసీ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పి.వి.రావు, కండక్టర్ కే.శ్రీనివాసరావు, వాళ్ళ రంగారెడ్డి (జడ్పిటిసి), మాజీ జెడ్పిటిసి ముత్యాల రామారావు, కూనవరం టిడిపి అధ్యక్షులు. బర్కపాటి ప్రకాశరావు,




మండల సిపిఎం కార్యదర్శి పులి సంతోష్ కుమార్, పొడియం గోపాల్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏ. లీలా కృష్ణ, టిడిపి మండల కార్యదర్శి బురక కన్నారావు. టీడీపీ సీనియర్ నాయకులు బీరక సూర్య ప్రకాష్, పొడియం శ్రీరామ్ మూర్తి, మామిడి రాజు, ఎన్. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ముంపుకు గురిఅవుతున్న గ్రామాలను ప్రయారిటీ గ్రామాలుగా గుర్తించండి

(సిపిఎం. మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్)

ప్రజాభూ మి, వి.ఆర్.పురం.

ప్రతీ ఏటా గోదావరి వరదలు సంభవించి, పోలవరం బ్యాక్ వాటర్ వలన ముంపునకు గురవుతున్న ఏజన్సీ గ్రామాలను ప్రయారిటీ గ్రామాలుగా గుర్తించాలని, సిపిఎం మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక రేఖపల్లిలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆపార్టీ ముఖ్య కార్యకర్తలతో సమావేశంనీ మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా పులి సంతోష్ కుమార్ మాట్లాడుతూ వి ఆర్ పురం మండల పరిధిలోని జల్లివారి గూడెం, సున్నంవారిగూడెం, చిన్నమట్టపల్లి, నూతిగూడెం, గుర్రంపేట, ఉమ్మడివరం, అన్నవరం, రేకపల్లి, తోటపల్లి, గ్రామాలు ఏటా గోదావరి వరదలు సంభవించి, పోలవరం బ్యాక్ వాటర్ వలన ముంపునకు




గురవుతున్న గ్రామాలను ప్రయారిటీ గ్రామాలుగా గుర్తించి, తక్షణమే అన్ని రకాల సర్వేలు చేసి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కొన్ని గ్రామాల్లో భూములు, ఇల్లు సహా మునిగిపోతుండగా కొన్ని గ్రామాల్లో భూములు మొత్తం మునిగి గ్రామాలు మునగకుండా ఉంటున్నాయని, భూములన్నీ కోల్పోయి నీటి మధ్యలో గ్రామం వరకు మిగిలిపోవడం వల్ల వారందరూ కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు ఆలోచన చేసి ఇట్టి గ్రామాలను 41.15 కాంటూర్ పరిధిలో చేర్చాలని అన్నారు. ప్రభుత్వం నుంచి స్పందించి ఈ ముంపు గ్రామాలకు న్యాయం చేయకపోతే త్వరలోనే అన్ని గ్రామాల నిర్వాసితులను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు సున్నం రాజులు , సోయం చినబాబు, మండల కమిటీ సభ్యులు పోడియంశ్రీరామ్ మూర్తి, పంకు.సత్తిబాబు, గుండుపూడి లక్ష్మణరావు, వడ్లది రమేష్, శ్రీరపు తాతబాబు, కొమ్మ సిచ్చు సత్యనారాయణ, కారం సుందరయ్య, తుర్రం బాబురావు, కారం సత్తిబాబు, కదల కొండయ్య రెడ్డి, తోడం.రాజు తదితరులు పాల్గొన్నారు.

## మినీ హాల్ ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రజాభూమి ప్రతినిధి, ఏలూరు:

మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నూతన హంగులతో రీ మోడల్ చేసిన మినీ కాన్ఫరెన్స్ హాల్ను ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య, నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు బడేటి చంటి మాట్లాడుతూ కాన్ఫరెన్స్ హాలు ఎంతో సుందరంగా ఉందన్నారు. అయితే ప్రజాప్రతినిధులందరూ వారి డివిజన్లను కాన్ఫరెన్స్ హాల్ ఉన్నంత సుందరంగా తయారు చేయాలన్నారు. వచ్చే వర్షాకాలం నాటికి ప్రజలు రోడ్లు,డ్రైన్లు సమస్యల గురించి మన వద్దకు రాకుండా చూసుకోవాలన్నారు. మేయర్ నూర్జహాన్ పెదబాబు మాట్లాడుతూ. గతంలో కౌన్సిల్ హాల్ ఇప్పుడు నూతన హంగులతో కాన్ఫరెన్స్ హాల్ గా తీర్చిదిద్దడం జరిగిందన్నారు.

మున్సిపల్ కార్పొరేషన్ లో ఏడు పంచాయతీలు



విలీనం కావడంతో కార్పొరేషన్ లో జనాభా పెరగడం. అధికారులు సిబ్బంది పెరగడం జరిగిందన్నారు. కార్పొరేషన్లో ఉన్న 7 సెక్షన్లఅధికారులు, సిబ్బంది, అంతేకాకుండా సచి వాలయాలకు సంబంధించిన సిబ్బందితో ఎప్పటికప్పుడే రివ్యూలు నిర్వహించుకోవడానికి ఈ మినీ కాన్ఫరెన్స్ హాల్ ఉపయోగించడం జరుగుతుందని మేయర్ నూర్జహాన్ పెదబాబు అన్నారు.

ఈ సందర్భంగా కౌన్సిల్ హాల్ ఎంతో సుందరంగా తీర్చిదిద్దిన కాంట్రాక్టర్ మాలిక్ అతని కుమారుడు



అమీర్లను నగరపాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు బొకే ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏ భాను ప్రతాప్, అదనపు కమిషనర్ జి. చంద్రయ్య, ఎం ఈ సురేంద్రబాబు,డిప్యూటీ మేయర్లు పప్పు ఉమా మహేశ్వరరావు,వందరానీదుర్గాభవాని శ్రీనివాస్,కో-ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, జాల సుమతి బాలాజీ, కార్పొరేటర్లు వంకదారు ప్రవీణ్,జిన్నూరు కనక నరసింహారావు,దేవరకొండ శ్రీనివాసరావు,కల్వకొల్లు సాంబ,అర్జీ సత్యవతి నాగేశ్వరరావు,పాము శామ్యూల్,ఈదుపల్లి పవన్,బత్తిన విజయకుమార్,సబ్బన శ్రీనివాసరావు,జనపరెడ్డి కృష్ణతదితరులు పాల్గొన్నారు.

## ఆకలి అన్న వారికీ లేదు అనకుండా అన్నం పెట్టిన అమ్మ డొక్కా సీతమ్మ

**పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో తుమ్మలపల్లి రమేష్ సొంత ఖర్చులతో నిర్విఘ్నం గా జగ్గంపేట లో డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహణ**

ప్రజా భూమి జగ్గంపేట

ప్రతి మంగళవారం జగ్గంపేట నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేటలో జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో పాత పోలీస్ స్టేషన్ వద్ద డొక్కా సీతమ్మ ఉచిత క్యాంటీన్ ను నిర్వహిస్తున్నారు . ఈ డొక్కా సీతమ్మ క్యాంటీన్ ప్రతి మంగళవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం వరకు ఈ అన్నదానం జరుగుతుంది.



పేదలు, ఇతర ప్రాంతాల నుంచి జగ్గంపేట పని మీద వచ్చే వారు, చిన్న చిన్న వ్యాపారులు ఇక్కడ అన్నం స్వీకరించడం జరుగుతుంది. ఈరోజు డొక్కా సీతమ్మ కాంటీన్ కి జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ హాజరయ్యి స్వయం గా పేదలకు భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారు స్ఫూర్తితో గత ఎన్నికల అనంతరం నుండి జగ్గంపేట టౌన్ లో సొంత ఖర్చులతో ఈ డొక్కా సీతమ్మ అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నారు అని అన్నారు. ఈకార్యక్రమంలో సూరంపాలెం బాలు,రాజనాల శ్రీను,ఉలిసి ఐరాజు,మాదారపు వీరబాబు,బొడ్డుకొండ వెంకటరమణ, కురుమల్ల నాగేశ్వరావు, కనకరాజు, అడబాల వీరబాబు,గంధం శ్రీనివాస్, డ్రిల్ గోకేడ రమణ, డ్రిల్ మాస్టారు ఇతర నాయకులు పాల్గొన్నారు

## అకాల వర్షానికి తంటీ కొండలో నేలకొరిగిన వరి పంట పొలాలు

**దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించిన అధికారులు టిడిపి నాయకులు**

ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేట నియోజకవర్గం గోకవరం మండలం తంటికొండ గ్రామంలో సోమవారం సాయంత్రం కురిసిన అకాల వర్షాలకు వరి పంట పొలాలు నేల కు వరిగాయి. భారీ పంట నష్టం జరిగింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ వెంటనే స్పందించి ఎమ్మార్వో ను, వ్యవసాయ శాఖ అధికారులను, వీఆర్వోను పంట నష్టాలను అంచనా వేసి పంట పొలాలను పరిశీలించాలని ఆదేశించడంతో వారు మంగళవారం నష్టపోయిన పంట పొలాలను పరిశీలించారు. ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో



బదిరెడ్డి అచ్చన్న దొర, బదిరెడ్డి బాబి, నాగం వెంకటపతి, గేద్దం బాబు తదితరులు పాల్గొన్నారు.

# చింతంనీడి పుణ్య దంపతులు విశేషపూజలు

## లక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దివ్య కళ్యాణ మహోత్సవం



ప్రజా భూమి తుని

ఆధ్యాత్మికం.. ఎన్ సూరవరమంతా ఆధ్యాత్మిక శోభతో పులకరించింది. శ్రీనివాసుని దివ్య కళ్యాణం కనులారా వీక్షించేందుకు ఊరూ వాడ నుంచి కదిలి వచ్చిన అశేష భక్త జనులతో తుని మండలం ఎన్ సూరవరం జనసంద్రమైంది. కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి వార్షిక దివ్య కళ్యాణం అంగరంగ వైభవంగా ఆలయ ధర్మకర్త చింతంనీడి అబ్బాయి ఆధ్వర్యంలో శోభాయమానంగా జరిగింది. ప్రతి ఏడాది మాదిరిగానే ఈఏడాది కూడ ఎన్ సూరవరం వెంకటేశుని కళ్యాణ మహోత్సవం కనుల పండువ చేసింది. స్వామి వారి కళ్యాణం సందర్భంగా సుగంధ పుష్పాలంకరణతో శ్రీ వారి ఆలయం పుష్ప శోభితమయింది. ఆలయ ధర్మకర్త చింతంనీడి అబ్బాయి పుణ్య దంపతులు కళ్యాణ కర్తలుగా వేదపండితులు స్వామి వారి కళ్యాణాన్ని జరిపించారు. స్వర్ణ శోభితుడైన వెంకటేశ్వరుని దర్శించుకున్న భక్త జనులు భక్తి పర్యంతమైయ్యారు. ఉదయం నుంచే వివిధ హెూమాలతో పూజాకార్యక్రమాలు ప్రారంభమైయ్యాయి. స్వామి అమ్మవార్లను సుగంధ పరిమళాలతో సర్వాంగసుందరంగా అలంకరించిన వేదపండితులు కళ్యాణ వేదికపై ప్రతిష్ఠించారు. అనంతరం కళ్యాణ కర్తలు చింతంనీడి అబ్బాయి పుణ్య దంపతులు చేత పూజా కార్యక్ర మాలు నిర్వహించిన తర్వాత కళ్యాణ తంతును పూర్తి చేసారు. కళ్యాణం ఆదత్యం ఆలయ పరిసరాలు గోవింద నామస్మరణతో మార్మోగాయి. అనంతరంజరిగిన మహా అన్నసమారాధన లో భక్త కోటి అన్నతీర్ధ ప్రసాదాలు స్వీకరించారు

# బాల నేత్ర బంధువు సంకురాత్రి ఫౌండేషన్ వారికి ధన్యవాదాలు తెలిపిన హెచ్ఎం రామకృష్ణ

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో ఆర్ ఆర్ బి హెచ్ ఆర్ పాఠశాలలో కిరణ్ కంటి ఆసుపత్రి వారి బాల నేత్ర బంధు అనే కార్యక్రమంలో సంకురాత్రి ఫౌండేషన్ వారి కాకినాడ వారి ద్వారా పిఠాపురం పట్టణంలో ఆర్ ఆర్ బి హెచ్ ఆర్ పాంశాలలో 35 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు చేసి కంటికి సంబంధించి సైటు ఉన్నవారికి ఉచితంగా కళాజోళ్ళు విద్యార్థి విద్యార్థినులకు పంపిణీ చేశారు. 15 వార్డు కౌన్సిలర్ రాయుడు శ్రీనుబాబు మాట్లాడుతూ సంకురాత్రి ఫౌండేషన్ వారు ఉచితంగా కళ్ళజోళ్ళు ఇచ్చినందుకు అభినందనలు తెలిపారు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి ఏ వి రామకృష్ణ, పదో వార్డ్ కౌన్సిలర్ అల్లవరపు నగేష్ మాట్లాడుతూ పద్మశ్రీ అవార్డు గ్రహీత సంక్రాత్రి ఫౌండేషన్ అధ్యక్షులు సేవారత్నాలు డాక్టర్ చంద్రశేఖర రావుకి కృతజ్ఞతలు తెలియజేశారు, సంస్థ తరఫున సత్యనారాయణ దగ్గర ఉండి విద్యార్థులకు కళ్ళజోళ్ళు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు హెచ్ఎం రామకృష్ణ 15వ వార్డ్ కౌన్సిలర్ రాయుడు శ్రీనుబాబు, 10వ వార్డ్ కౌన్సిలర్ అల్లవరపు నగేష్, విద్యా కమిటీ చైర్మన్ లక్ష్మణరావు, వైస్ చైర్మన్ సూర్య భవాని, ఏసు పాదం పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# బిక్కవోలు మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం

ప్రజా భూమి బిక్కవోలు




బిక్కవోలు మండల%శీ% బిక్కవోలు ఎంపీడీఓ కార్యాలయంలో మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్ని, అధికారులతో మండలంలోని సమస్యలపై చర్చి%శీ%చి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగింది. అదే విధంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలల కాలంలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని వివరించి, మండలం అభివృద్ధి విషయంలో అందరూ కలిసికట్టుగా ముందుకు వెళ్ళాలని కోరిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ సమావేశంలో అధికారులు, జడ్పీటీసీ,ఎంపీపీ,ఎంపీటీసీలు, సర్పంచులు,ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# అన్నవరం దేవస్థానంలో ఈ నెల 30వ తేదీన పంచాంగ శ్రవణం

## ఉగాది పచ్చడి వితరణ పండిత సత్కారం

## శ్రీ శ్రీశ్రీ స్వామివారి అమ్మవార్ల వెండి రథం పై ప్రకార సేవ

## కొండ దిగువన వెండి గజవాహన గ్రామ సేవ -కార్యనిర్వహణాధికారి ప్రకటన

ప్రజా భూమి ప్రతినిధి అన్నవరం




కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం శ్రీ శ్రీ శ్రీ వీర వేంకట సత్య నారాయణ స్వామి వారి దేవస్థానము నందు వైధిక కమిటీ వారి సూచనల ప్రకారము మర్చి 30 తేది ఆదివారము రోజున శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినము సందర్భముగా శ్రీ స్వామివారి అనివేటి మండపము నందు పంచాంగ శ్రవణం, పండిత సత్కారము, ఉగాది పచ్చడి వితరణ మరియు ఉదయం గం.11.30 గంటలకు శ్రీ స్వామి అమ్మవార్లను వెండి రధము పై ప్రకార సేవ సాయంత్రం 7.గంటలకు కొండ దిగువన వెండి గజవాహన గ్రామసేవ మొదలగు వైధిక కార్యక్రమములు నిర్వహించబడును. కావున, పై వైధిక కార్యక్రమములకు హాజరై, శ్రీ స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులు కావలసినది గాను మరియు మీ ద్వారా భక్తులకు, గ్రామస్తులు విజ్ఞప్తి.

# దుచ్చార్తి శ్రీ శ్రీ శ్రీ నూకాలమ్మ వారి జాతర మహోత్సవం మార్చి 26వ తేదీ నుండి 30వ తేదీ వరకు నిర్వహిస్తున్నాం

## పంచాయితీ సర్పంచ్ పల్లాల నాగరత్నం ఆలయ కమిటీ

ప్రజా భూమి అడ్డతీగల



అల్లూరి సీతారామరాజు జిల్లా అడ్డతీగల మండలం దుచ్చర్తి గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ నూకాలమ్మ అమ్మవారి జాతరను మార్చి 26వ తేదీ నుండి 30వ తేదీ వరకు ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ నిర్ణయించినందున ప్రతి ఒక్కరూ ఈ అమ్మవారి జాతరలో జయప్రదం చేయవలసిందిగా గ్రామ సర్పంచ్ పల్లాల నాగరత్నం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాతర మహోత్సవంలో రాత్రి సమయంలో సినిమాలు డాన్స్ ప్రోగ్రాం లో డప్పుల ప్రోగ్రాములు తదితర ప్రోగ్రామ్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె ప్రకటనలో వివరించారు. దుచ్చెత్తి నూకాలమ్మవారి జాతరంటే చుట్టుపక్కల ప్రాంతాల నుండి వివిధ మండలాల నుండి అనేకమంది భక్తులు ప్రజలు విచ్చేస్తూ జయప్రదం చేయడం ఆనవాయితీ. అంతేకాకుండా అమ్మవారి జాతరలో భక్తులు విశేషంగా పాల్గొని అమ్మవారికి అభిషేకాలు నిర్వహించు కుంటారు. అలాగే భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుందని నాగరత్నం తెలిపారు.

# నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి దృష్టి సారించి 15 కోట్ల 86 లక్షలు మంజూరు

## నా హృదయపూర్వక కృతజ్ఞతలు ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



ప్రత్తిపాడు నియోజకవర్గము లో వివిధ అభివృద్ధి లో కార్యక్రమం లో భాగంగా ఈ నియోజక వర్గంలో వివిధ రోడ్ల నిర్మాణమునకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ 15 కోట్ల 83 లక్షల రూపాయల నిధులను విడుదల చేయడం జరిగిందన్నారు. మా నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి మా నియోజకవర్గ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియ జేస్తున్నాను.. దశాబ్దాల కాలంగా పరిష్కారం కాని, అనేక సమస్యలను పరిష్కరించడమే కాకుండా నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనులకు అవసరమైన నిధులను, అడిగిన వెంటనే విడుదల చేస్తూ నియోజవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రివర్యులు చేస్తున్న సహకారం మరువలేనిది.. నియోజవర్గంలో బీటీ రోడ్లకు, సీసీ రోడ్లకు ఇప్పటికే కోట్ల రూపాయలను మంజూరు చేసి వారు సహకరించడం జరిగిందన్నారు ప్రత్తిపాడు నియోజవర్గం లోని బీటీ రోడ్లు, సీసీ రోడ్ల నిర్మాణ మునకు భారీ స్థాయిలో నిధులు మంజూరు చేసి మా నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి కూడా నియోజవర్గ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.


ఏలేశ్వరం మండలంలో సిసి రోడ్ల నిర్మాణమునకు 62 లక్షల రూపాయలను, ప్రత్తిపాడు మండలంలో సీసీ రోడ్ల నిర్మాణమునకు కోటి 33 లక్షల రూపాయలను, శంఖవరం మండలంలో సీసీ రోడ్ల నిర్మాణమునకు 80 లక్షల రూపాయలను, రౌతులపూడి మండలంలో సీసీ రోడ్ల నిర్మాణమునకు 85 లక్షల రూపాయలను విడుదల చేయడం జరిగిందన్నారు. కొంతంగి కొత్తూరు నుండి అచ్చంపేట మీదుగా గొంది కొత్తపల్లి గ్రామానికి బి టి రోడ్డు నిర్మాణం కు రెండు కోట్ల 20 లక్షల రూపాయలను, కత్తిపూడి జాతీయ రహదారి నుండి వజ్ర కూటం గ్రామానికి బీటీ రోడ్డు నిర్మాణానికి కోటి 98 లక్షలు, ఏలేశ్వరం మండలం ఎర్రవరం గ్రామం నుండి తిరుమాలి గ్రామం వరకు బీటీ రోడ్డు నిర్మాణమునకు 70 లక్షలు, జాతీయ రహదారి చిన్నింపేట నుండి పెద్దనాపల్లి గ్రామానికి బీటీ రోడ్ నిర్మాణమునకు కోటి 35 లక్షలు, రౌతులపూడి మండలంలో లచ్చిరెడ్డిపాలెం గ్రామం నుండి ఎన్ . ఎన్ పట్నం వరకు బీటి రోడ్ నిర్మాణమునకు రెండు కోట్ల 60 లక్షల రూపాయలు, రౌతులపూడి , గిడజం రోడ్డు నుండి బి బి పట్నం మీదుగా లచ్చిరెడ్డిపాలెం వరకు బీటీ రోడ్ నిర్మాణనకు కోటి 80 లక్షల రూపాయలు, రాజవరం నుండి దిగువశివాడ గ్రామం వరకు బీటీ రోడ్ నిర్మాణమునకు కోటి రూపాయలు, రాజవరం ,దిగువ శివాడ రోడ్ నుండి గంగవరం వరకు బీటీ రోడ్ నిర్మాణమునకు 60 లక్షల రూపాయలు నిధులను మంజూరు చేయడం జరిగిందని నియోజవర్గ ప్రజలకు కూటమి నాయకులకు ఈ సందర్భంగా తెలియజేయడానికి సంతోషిస్తున్నానునని ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా మంగళవారం తెలిపారు.

# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో లింగంపర్తి గ్రామంలో స్మశాన వాటిక ఆక్రమణపై ఫిర్యాదు.

## అధికారులు స్పందించి స్మశాన వాటికను సర్వే నిర్వహిస్తున్నారు.

## ప్రభుత్వ ఉన్నతాధికారులకు అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన బిజెపి యువమోర్చా ఏలేశ్వరం మండల రూరల్ అధ్యక్షులు గరికి నాగు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామంలో స్మశానం యొక్క స్థలం 2 ఎకరాల 11 సెంట్లు లలో అక్రమంగా ఆక్రమణ చేసి ఇండ్ల నిర్మాణం చేసి స్మశానంలో కాపురం ఉంటున్నారు. ఈ సందర్భంలో భారతీయ జనతా పార్టీ ఏలేశ్వరం రూరల్ మండల యువ మోర్చా అధ్యక్షులు గరికి నాగు ఈనెల 16వ తారీఖున జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంలో మండల తాసిల్దార్ కి కలెక్టర్ కి ఫిర్యాదు అందిన సందర్భంలో ఎమ్మార్వో సర్వే చేయించి మా పనిమని మేము చేస్తున్నాం అని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధికారులు మండల అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొట్టపల్లి. వెంకటరమణ లింగంపర్తి భారతీయ జనతా పార్టీ గ్రామ అధ్యక్షులు కరిని. సత్యనారాయణ గొంప. శివ కుమార్ యాదవ్,గూడి సత్తిబాబు, పొట్టపల్లి. బుజ్జి, పొట్టపల్లి. వేణు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రత్తిపాడు బిసి బాలికల హాస్టల్ ను తనిఖీ చేసి బాలికలకు న్యాయ అవగాహన సదస్సు

## ప్రత్తిపాడు కోర్ట్ ఇంచార్జ్ లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ లీలా శ్యాం సుందరి

ప్రజా భూమి ప్రతినిధి ప్రతిపాడు





ప్రత్తిపాడు లో బీసీ బాలికల వసతి గృహం నందు న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా ప్రత్తిపాడు కోర్ట్ ఇంచార్జ్ మండల లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ లీలా శ్యాం సుందరి హాజరై స్టాక్ రూమును వంటశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలు, వారికి చట్ట ప్రకారం రాజ్యాంగంకల్పించిన హక్కులు , ఈ సమాజాన్ని ఉన్నత మైన సమాజంగా తీర్చి దిద్దేందుకు వారు చేయాల్సిన విధి, విధానాలు తెలియ జేశారు. అడ్వకేట్ అవసరాల దేవి మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు పిల్లలపై లైంగిక దాడులకు పాల్పడుతున్న వారిపై పోక్సో చట్ట కింద రక్షణ కల్పించడం ముఖ్య ఉద్దేశం అన్నారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అనేదానిపై వివరణ ఇచ్చారు బాలికలపై అసభ్యకరంగా ప్రవర్తించిన శరీర భాగాలపై తాకిన పోక్సో చట్టం వర్తిస్తుందని ఆమె వివరణ ఇచ్చారు. పోక్స్ చట్టం బాలురకు బాలికలకు ఇరువురికి వర్తిస్తుందని తెలియజేశారు పోక్స్ చట్టం ద్వారా కఠినమైన శిక్షలు ఉన్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐలాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుగత శివన్నారాయణ ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజాల చిట్టిబాబు సెక్రటరీ మధుబాబు ప్యానల్ అడ్వకేట్ మరియు ప్రతిపాడు బార్ అసోసియేషన్ న్యాయవాదులు పారా లీగల్ వాలంటీర్స్ హాస్టల్ వార్డెన్ పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంటుకు ఏలేశ్వరం వాసి ఎస్.సాయి ప్రదీప్ ఎంపిక

ప్రజాభూమి ప్రతినిధి ఏలేశ్వరం




రాష్ట్రస్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్- 2025కు కాకినాడ జిల్లా ఏలేశ్వరం కు చెందిన విద్యార్థి ఎస్.సాయి ప్రదీప్ ఎంపికయ్యారు. ఏపీ అసెంబ్లీలో జరిగే యూత్ పార్లమెంటులో సాయి ప్రదీప్ శ్రీకాకుళం జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తారు. యూత్ పార్లమెంటు 2025లో పాల్గొనే అవకాశం కోసం కోస్తా ఆంధ్ర జిల్లా నుంచి వేల సంఖ్యలో విద్యార్థులు ఒక్క నిమిషం వీడియోను మై భారత్ యాప్లో అప్లోడ్ చేశారు. వారిలో స్క్రీనింగ్ ద్వారా 100 మందిని ఎంపిక చేశారు. వీరికి వైజాగ్ గీతం డీమ్డ్ యూనివర్సిటీలో ఈ నెల 24 న యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఎంపిక ప్రక్రియ నిర్వహించారు. దీనిలో సాయి ప్రదీప్ అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి టాప్ 10 లో ఒకరిగా ఎంపిక అయ్యారు. ఈ నెల 28 తేది న ఏపీ అసెంబ్లీలో స్పీకర్ ముందు భారతదేశ రాజ్యాంగ వ్యవస్థ అనే అంశంపై సాయి ప్రదీప్ మాట్లాడ నున్నారు. సాయి ప్రదీప్ స్పార్క్ సంస్థ లో సీఈఓ గా ఇప్పటికే సైన్స్ అండ్ టెక్నాలజీ మరియు ఇస్రో,డి ఆర్ డి ఓ, నాసా ప్రతినిధిగా చాలా ప్రాజెక్టుల చేశారు ప్రస్తుతం శ్రీకాకుళం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయంలో బీటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. ప్రతిభ కనబరిచిన సాయి ప్రదీప్ ను అద్యాపక బృందం,కుటుంబ




సభ్యులు,ప్రజా ప్రతి నిధులు అభినందించారు. స్పార్క్ చైర్మన్ సందీప్ మాట్లాడుతూ మన కాకినాడ జిల్లా ఏలేశ్వరం కు చెందిన ప్రదీప్ రాష్ట్రస్థాయి యూత్ పార్లమెంటుకు ఎంపిక అవడం అనేది చాలా గొప్పతనం అని ఇలాంటి అవకాశాన్ని ప్రభుత్వం యువతకు ఇవ్వడం చాలా ఆనందకరమని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యొక్క ఆలోచనతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు యువతకు ప్రాధాన్యత ఇవ్వడం గొప్ప విషయం అని స్పార్క్ టీమ్ అంతా చాలా ఆనందం వ్యక్తం చేశారు.

# పిఠాపురంలో ఆర్వోబీ నిర్మాణానికి నిధులు కేటాయించాం: మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం




రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాతినిథ్యం వహిస్తోన్న కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్వోబీ) నిర్మాణానికి పరిపాలనా అనుమతులు ఇచ్చినట్లు రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రైల్వే భద్రత పనుల కింద రోడ్లు మరియు బ్రిడ్జిల నిర్మాణంలో భాగంగా సేతుబంధన్ - కేంద్ర రోడ్లు మౌలిక సదుపాయాల నిధి (కసి ఆర్ ఐ ఎఫ్ ) పథకం కింద కాకినాడ జిల్లా పిఠాపురం మున్సిపాలిటీ పరిధిలో వి వి సెక్షన్ మీదుగా సామర్లకోట %-% ఉప్పాడ రోడ్డులో రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్వోబీ) నిర్మాణానికి ఆమోదం తెలపడం జరిగిందన్నారు. సామర్లకోట - ఉప్పాడ రోడ్డులోని రైల్వే కి.మీ 640/30-32 వద్ద లెవెల్ క్రాసింగ్ నంబర్ 431 కు బదులుగా రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్ ఓ బి ) నిర్మాణానికి రెండవ దశ పరిపాలనా అనుమతుల కింద రూ. 59.70 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. పిఠాపురం నియోజకవర్గం లో ట్రాఫిక్ రద్దీ, స్థానిక ప్రజల ఆకాంక్షలను దృష్టిలో పెట్టుకుని, గత ఎన్నికల సమయంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్థానిక ప్రజలకు ఈ రైల్వే ఓవర్ బ్రిడ్జిని నిర్మిస్తామంటూ హామీ ఇవ్వడం జరిగింది.. నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధాని నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రంలో కీలకమైన ప్రాజెక్టులు, ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. నేడు ఆర్థిక ఇబ్బందులు రాష్ట్రాన్ని వెంటాడుతున్నా, నాడు ప్రతిపక్షంలో ఉండగా ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నేరవేరుస్తూ కూటమి ప్రభుత్వం విజయవంతంగా పయనిస్తోందన్నారు.

గత 5 ఏళ్లలో రాష్ట్రంలో కనీస మౌలిక సదుపాయాల కల్పనపై వైసీపీ ప్రభుత్వం ఎక్కడా దృష్టి పెట్టిన దాఖలానే లేదు. దీంతో రాష్ట్రంలోని రహదారులు అత్యంత దారుణంగా మారిపోయిన పరిస్థితిలో ప్రజలు పడ్డ తీవ్ర ఇబ్బందులు మన కళ్లతో చూశాం. దీంతో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారం చేపట్టగానే గుంతల రహిత రోడ్ల మిషన్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని, విజయవంతంగా పూర్తి చేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 20 వేల కి.మీ మేర రోడ్లను గుంతల రహితంగా తీర్చిదిద్ది. 95 శాతం పైగా గుంతల రోడ్ల రూపురేఖలను నేడు పూర్తిగా మార్చివేయడం జరిగిందన్నారు. అతి త్వరలో రాష్ట్రంలో 100 శాతం రోడ్లను గుంతల రహితంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల మంత్రిత్వ శాఖ మంత్రి తెలిపారు.

# తిరుమలలో జ్యోతుల నెహ్రూను కలిసిన రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు)

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండల సభ్యులు జ్యోతుల నెహ్రూ టీటీడీ బోర్డు సమావేశం నిమిత్తం గత మూడు రోజులుగా తిరుమలలో ఉన్నారు. మంగళవారం రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) శ్రీవారి దర్శనం నిమిత్తం తిరుమల చేరుకుని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూతో అన్నమయ్య గెస్ట్ హౌస్ లో సమావేశం అయ్యారు. టిటిడి బోర్డు సమావేశంలో తీసుకున్న తీర్మానాలు చాలా బాగున్నాయని వారు అన్నారు రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొండబాబు బుధవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకుంటానని కొండబాబు తెలియజేశారు.

ప్రజాభూమి



## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో (కెజిబివి) ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం




బ్రహ్మంగారిమఠం మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 2025 - 26 విద్యా సంవత్సరానికి గాను 6 వ తరగతి ప్రవేశానికి మరియు 7,8,9 తరగతులలో మిగిలి ఉన్న సీట్లకు ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ అనూష తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 22 నుండి ఏప్రిల్ 11 తేదీ వరకు ఆన్లైన్ లో దరఖాస్తులు అందుబాటులో ఉంటాయని అనాధలు, బడి బయట పిల్లలు, బడి మానేసిన వారు పేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, బిపిఎల్ బాలికలు మాత్రమే ఈ ప్రవేశాలకు అర్హులు అని పేర్కొన్నారు ఆన్లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులను మాత్రమే అడ్మిషన్కు పరిగణించబడతాయని ఎంపికైన విద్యార్థులకు ఫోన్ మెసేజ్ ద్వారా సమాచారం అందించడం జరుగుతుందన్నారు.

## అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా పాత బీసీ హాస్టల్



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని చిన్నన్న రూములలో గల బీసీ హాస్టల్ అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారింది. గతంలో విద్యార్థులు ఈ హాస్టల్లో ఉంటూ చదువును అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకున్నవారున్నారు. ఈ హాస్టల్ శిధిలావస్థకు చేరుకోవడంతో అధికారులు మరొక ప్రైవేట్ భవనాలలోకి బీసీ హాస్టల్ ను మార్చడం జరిగింది అలాంటి ఈ హాస్టల్ లో ఉదయం లేచినప్పటి నుంచి మందుబాబులు మద్యం సేవించి,మద్యం తాగిన అనంతరం సీసాలను విసిరి వేస్తూ హల్చల్ సృష్టిస్తూ దారిన పోయే పాదాచారులతో ఘర్షణలకు పాల్పడుతూ,ఇబ్బందులకు గురి చేస్తున్నారు. సచివాలయాలను, హాస్టల్స్ ను ప్రైవేటు భవనాలలోకి మార్పు చేసి లక్షలు లక్షలు అద్దెలు చెల్లిస్తూ ప్రజల సొమ్ము నిరుపయోగం కాకుండా ఈ హాస్టల్ స్థలంలో నూతన భవన నిర్మాణాలు చేపట్టి సచివాలయాలను, హాస్టల్స్ ను ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పాత భవనాలను తొలగించి, నూతన భవనాలను నిర్మించాలని, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడకుండా గట్టి నిఘా ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

## మత్స్య శాఖ నూతన రెగ్యులర్ ఎఫ్ డీ ఓగా బాలరాజు

ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం



బ్రహ్మంగారి మఠం మండలం తెలుగు గంగ రిజర్వాయర్ సమీపాన గల మత్స్య క్షేత్రం ను సందర్శించిన నూతన ఎఫ్ డీ ఓ బాలరాజు మరియు కిరణ్. చాలా రోజులనుండి ఉన్నటువంటి ఎఫ్ డీ ఓ కిరణ్ ఇంచార్జ్ స్థానంలో ప్రమోషన్ మీద రెగ్యులర్ ఎఫ్ డీ ఓ బాలరాజు వచ్చారన్నారు. జిల్లా అధికారి డీ డీ శాంతి మేడం ఆదేశాల మేరకు మఠం మత్స్య క్షేత్రం ను సందర్శించమన్నారు. ఎఫ్ డీ ఓ బాలరాజు మాట్లాడుతూ స్థానిక మత్స్య కారులను కలసి మత్స్య కార సొసైటి ఎన్నికల గురించి సొసైటీ సభ్యులతో మాట్లాడి వారి అభిప్రాయం తెలుసుకొని సొసైటీ నూతన కార్యవర్గ ఎన్నికలు జరిపి సొసైటీ అధ్యక్షులు ను ఏర్పాటు చేయుటకు సభ్యులు అందరూ కలసి ముందుకు రావాలని పై అధికారుల ఆదేశాల మేరకు వచ్చామన్నారు. మరియు తెలుగు గంగ రిజర్వాయర్ నందు నావ సహాయం తో కొత్త వారు చేపలు పడుతున్నారని, నావకు రిజర్వాయర్ లో పర్మిషన్ లేదు అని, తెప్ప మరియు బెండు లేదా ట్యూబ్ సహాయం తో చేపలు పట్టుకోవాలని తెలిపారు. ప్రతి మత్స్య కారుడు 450 అడుగులు మాత్రమే వలలు వేయాలి అని తెలిపారు. లోకల్ గా 10 కిలోమీటర్ల పరిధిలో వున్న లైసెన్స్ దారులు మాత్రమే చేపలు పట్టు కొనుటకు అర్హులు అని తెలిపారు.

## ఆశ్రమాలకు నిత్యవసర సరుకులు వితరణ

ప్రజాభూమి, పులివెందుల(లింగాల)



కడప విద్యుత్ ఉద్యోగుల సామాజిక సేవా సంఘం ఆధ్వర్యంలో పులివెందుల డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.ప్రసాద్ రెడ్డి ఆద్వర్యంలో మంగళవా రం వేంపల్లిలో అమ్మ ఆశ్రమంకు,లింగాల సమీపం లో ఉన్న దీనబందు మానసిక వికలాంగుల ఆశ్రమం కు నిత్యావసర సరుకులు పంపిణీ పంపిణీ చేశారు. సందర్భంగా ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ వికలాంగులకు నిత్యవసర సరుకులు అందించడం తో మనసు ప్రశాంతంగా సంతోషంగా ఉందన్నారు. కడప విద్యుత్ ఉద్యోగుల సామాజికసేవా సంఘం తరఫున ప్రతి సంవత్సరం ఏదో కార్యక్రమం చేపట్ట డం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కె. రమేష్ ,కార్యదర్శి జి.నాగ శేషారెడ్డి , కోశాధికారి ఎన్.నరసింహులు , వేంపల్లి సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.వెంకట నాగేంద్ర , పులివెందుల పట్టణం సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ గురుమోహన్ రెడ్డి , పులివెందుల డివిజన్ ఎఇ లు,తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## అసంపూర్తి పనులను పూర్తి చేసి త్వరలో ప్రారంభిస్తాం

### - ఆర్టీసీ బస్టాండ్ ని పరిశీలించిన ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



పదిశాతం మేర అసంపూర్తిగా ఉన్న ఆర్టీసీ బస్టాండ్ పనులను పూర్తి చేసి త్వరలో ప్రారంభిస్తామని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆర్టీసీ అధికారులతో కలిసి వేంపల్లెలోని బస్టాండ్ ని ఎమ్మెల్సీ పరిశీలించారు. అలాగే ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా ఆర్టీసీ బస్సులు తాత్కాలికంగా బస్టాండ్ లోపలికి వెళ్లేందుకు మరమ్మతు పనులను ఆయన దగ్గరుండి చేయించారు. దీంతో అక్కడ ఉన్న ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం బస్టాండ్ ప్రారంభానికి సిద్ధం చేయాలని సంబంధిత ఉన్నతాధికారులకు ఫోన్ ద్వారా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జీవి రమణ, డివి.సుబ్బారెడ్డి, కృష్ణారెడ్డి, పోతిరెడ్డి శివ, భాను కిరణ్, మహేష్, సాయికృష్ణా రెడ్డి, జయశంకర్ రెడ్డి,ప్రకాష్, జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్ పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్తకు శ్రద్ధాంజలి

ప్రజాభూమి, వేంపల్లె



మండలంలోని తాళ్లపల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ కార్యకర్త, దివంగత ఎన్టీఆర్ వీరాభిమాని వీరయ్య భౌతిక కాయానికి తెలుగుదేశం పార్టీ వేంపల్లె మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి శ్రద్ధాంజలి ఘటించారు. మంగళవారం వీరయ్య నివాస గృహానికి చేరుకుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టిడిపి వ్యవస్థా పకుడు నందమూరి తారక రామారావు జయంతి, వర్ధంతి రోజున కార్యకర్త వీరయ్య ప్రతి ఏటా అన్నదాన కార్యక్రమం చేపట్టేవారని గుర్తు చేశారు. వీరయ్య ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగిరెడ్డి, వేమాకుమార్ పాల్గొన్నారు.

## అనాదలకు సేవ చేద్దాం...!

ప్రజాభూమి పోరుమామిళ్ళ :

ఏదిక్కుమొక్కులేని అనాదలు, అభాగ్యులకు చేసిన సేవలు ఆపరమా త్మునికి చేసినట్లేనని "షేర్ ది విజన్" సంస్థ అధ్యక్షుడు పొదిలినారాయణ కాశినాయన మండల తహశీల్దార్ వెంకటసుబ్బయ్య, ఆశ్రమ నిర్వాహకులు సిస్టర్లు పేర్కొన్నారు. కడప జిల్లా కాశినాయన మండలం అమగంపల్లి దగ్గరలోని బాలమ్మ వృద్ధాశ్రమం, హెూలీ ప్యామిలి హెూమ్ నందు ఉన్న అనాథ వృద్ధులకు షేర్ ది విజన్ సంస్థఆధ్వర్యంలో సుమారు 4లక్షలరూపాయలవిలువ చేసే బియ్యం,బ్యాళ్ళు, బట్టలు, చీరలు, దుప్పట్లు,చెప్పులు, స్టీల్ వాటర్ బాటిల్స్,కూలర్స్,ప్యాన్స్,మిక్సీ లు, టవాల్స్,నిత్యావసర వస్తువులు, సబ్బులు వస్తువులు తహశీల్దార్ వెంకట సుబ్బయ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా పొదిలి నారాయణ మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్రం లోని ఖమ్మం ప్రాంతంలో కేవలం కొందరు సాఫ్ట్వేర్ ఉద్యోగులు స్వచ్ఛందంగా సమాజానికి సేవ చేయాలనే దృక్పథంతో నే స్థాపించడం జరిగిందన్నారు.ఎక్కడై తే ఏ దిక్కు, మొక్కు లేని




అనాదలు ఉండే వృద్ధాశ్రమంలో ఉండే వృద్ధులకు,అనాదాశ్రమం,కుష్టు రోగుల కాలనీలలో ఉండే వారి కోసం ఎక్కువగా సహయం అందజేయడంజరుగుతుందన్నారు.ఇప్పటివరకు50కార్యక్రమాలుచేశామని,1000 కుటుంబాలకు మేము సహాయం చేయడం జరిగిందన్నారు.ఇంకా అనాదాశ్రమాలు నడుపుచు నిధు లు లేనివారు అడిగిన మేము సహాయం చేస్తున్నామన్నారు. ఇక్కడ పోరుమామిళ్ళ లో పుట్టి.పెరిగినప్ప టికి బిజినెస్ పరంగా తెలంగాణ రాష్ట్రం లో ఉన్నప్పటికీ ఇక్కడి హెూలీ ఫ్యామిలీ బాలమ్మ వృద్ధాశ్ర మం పెరు విని స్వయంగా వచ్చి చూసి ఈసహాయం చేసేందుకు తన టీమ్ ద్వారా ఈరోజు మీముందుకు వచ్చి అందిస్తున్నామన్నారు.ప్రతి ఒక్కరు



పేదలు,అనాదలకు సేవలు చేయండి అది దేవునికి చేసినటుఅవుతుందన్నారు.తహశీల్దార్ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ మా మండలంలో వృద్ధాశ్రమం ఉందని విన్నాను కానీ ఇప్పుడు చూశానని,ఇక్కడ రెవెన్యూ, నాపరం గా ఏ సహాయం కావాల్సి వచ్చిన నేను వెంటనే చేసి అభివృద్ధి కి నావంతుగా సహాయం అందిస్తామన్నారు. నిర్వాహకులు సిస్టర్స్ మాట్లాడుతూ హెూలీ ఫ్యామిలీ బాలమ్మ వృద్ధాశ్రమం లో సుమారు 100 మందికి సేవలు అందుతున్నా యని,దాతలు అందిస్తున్న సహా యం మరువలేనిదన్నారు.ఇక్కడి వృద్ధులకు ఆధార్ కార్డుల ను మంజూరు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో షేర్ ది సంస్థ టీమ్ రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ లలో ప్రవేశాల కోసం రిజిస్ట్రేషన్ ప్రారంభం

### ప్రవేశ ప్రక్రియపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన ఎంఈఓ వెంకటసుబ్బయ్య

ప్రజా భూమి ఒంటిమిట్ట

సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో (కేజీబీవీ) 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రవేశాల ప్రక్రియను అధికారికంగా ప్రారంభించినట్లు ఒంటిమిట్ట మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) వెంకటసుబ్బయ్య తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, తల్లిదండ్రులకు కేజీబీవీ పాఠశాలల్లో అందించబడే విద్యా మరియు వసతి సౌకర్యాల గురించి విపులంగా వివరించారని తెలిపారు.

**ప్రవేశాల గడువు:** రాష్ట్ర పథక సంచాలకుల ఆదేశాల మేరకు ఈనెల 22వ తేదీ నుంచి ఏప్రిల్ 11వ తేదీ వరకు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగుతుంది. 6వ తరగతిలో కొత్తగా ప్రవేశాల కోసం, అలాగే 7, 8, 9, 10, 11, 12 తరగతులలో మిగిలిన సీట్ల భర్తీ కోసం ఈ ప్రక్రియ నిర్వహించబడుతుంది. ఆసక్తి కలిగిన తల్లిదండ్రులు లేదా విద్యార్థులు స్థానిక కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపల్ను సంప్రదించి, అవసరమైన వివరాలతో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి అని తెలిపారు.

**అర్హులైన విద్యార్థులు:** ఈ ప్రవేశ ప్రక్రియ కేవలం నిర్దిష్ట అర్హత గల విద్యార్థులకే అందుబాటులో ఉంటుందని ఎంఈఓ వెంకటసుబ్బయ్య తెలిపారు. అనాధలు, బడి మానుకున్న పిల్లలు, బడి బయట ఉన్న విద్యార్థులు, షెడ్యూల్డ్ కులాలు , షెడ్యూల్డ్ తెగలు వెనుకబడిన తరగతులు , మైనారిటీలు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల వారు మాత్రమే ఈ ప్రవేశానికి అర్హులుగా ఉంటారు.

**కేజీబీవీ లో అందించబడే సదుపాయాలు:** కేజీబీవీ పాఠశాలలు విద్యార్థులకు పూర్తి ఉచిత విద్యను అందిస్తాయని ఎంఈఓ వివరించారు. విద్యతో పాటు ఉచిత హాస్టల్ వసతి, పోషకాహార భోజనం, యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, ఇతర విద్యా సామగ్రి ప్రభుత్వ ఆధ్వర్యంలో సమకూర్చబడుతుందని తెలిపారు. అలాగే,



విద్యార్థినుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ అన్ని అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు.

**అవగాహన కార్యక్రమం:** ఒంటిమిట్ట గ్రామంలో విద్యార్థులకు, తల్లిదండ్రులకు ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఇందులో కేజీబీవీ లో విద్యా విధానం, హాస్టల్ వసతి, కో-కరికులర్ యాక్టివిటీస్, భద్రతా ఏర్పాట్లు, ఉపాధ్యాయుల తీరుతెన్నులు, విద్యార్థినుల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు వంటి అంశాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించామని ఎంఈఓ వెంకటసుబ్బయ్య తెలిపారు. ప్రవేశాల కోసం ముందుగా ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. అర్హులైన విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో ఉన్నప్పుడు నియమావళి ప్రకారం ప్రాధాన్యత క్రమం నిర్ణయించబడుతుంది. ప్రవేశాలు పూర్తిగా మెరిట్ మరియు కోటా విధానాన్ని ఆధారంగా చేసుకుని జరుగుతాయని ఎంఈఓ స్పష్టం చేశారు.

ఈ అవకాశాన్ని ఆసక్తి కలిగిన విద్యార్థులు తప్పక వినియోగించుకోవాలని, ఏవైనా సందేహాలుంటే కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపల్ లేదా సంబంధిత విద్యాశాఖ అధికారులను సంప్రదించాలని ఎంఈఓ వెంకటసుబ్బయ్య సూచించారు. అవగాహన కార్యక్రమంలో మండల పరిధిలోని ఐఈఆర్టి లు, సిఆర్ఎంటి లు తదితరులు పాల్గొన్నారు.

**కేజీబీవీ లలో ప్రవేశాలు - పేద విద్యార్థులకు వెలుగురేఖ**

విద్యా దూరంగా ఉండే పేద విద్యార్థినులకు కేజీబీవీ లు ఓ గొప్ప అవకాశంగా మారాయని పలువురు అభిప్రాయపడ్డారు. ఉచితంగా అందించే విద్య, హాస్టల్ వసతి, అన్నీ సౌకర్యాలతో ఉన్న ఈ పాఠశాలలు పేద విద్యార్థినుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్నాయని తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రైతులను ఆదుకోవడంలో దొందూ దొందే- ఏపిసిసి అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



రైతులను ఆదుకోవడంలో టిడిపి, వైకాపా లు దొందూ దొందే అని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి ధ్వజమెత్తారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతు ఏడ్చిన రాజ్యం, ఎద్దు ఏడ్చిన సేద్యం బాగుపడవని, కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి వ్యవసాయ, సాగునీటి రంగాలకు పెద్ద పీట వేస్తూ వస్తోందన్నారు. కాంగ్రెస్ రైతుమిత్ర పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ పాలనలో అన్ని పంటలకు గిట్టుబాటు ధర లభించేదని, పావలావడ్డీ, సున్నావడ్డీ రుణాలు, బిందు-తుంపర సేద్యం సక్రమంగా అమలు అయ్యేవన్నారు. ఇన్పుట్ సబ్సిడీ, పంటల బీమా సకాలంలో అందేవని, కాంగ్రెస్ పాలనలో వ్యవసాయం పండుగ అనే వాతావరణం ఉండేదన్నారు. కానీ వైకాపా, టీడీపీ పాలనలో వ్యవసాయం దండుగా అనే వాతావరణం వచ్చిందన్నారు. ఏ పంటకు గిట్టుబాటు ధర లభించడం లేదని, ఇన్పుట్ సబ్సిడీ, పంటల బీమా సక్రమంగా అమలు కావడం లేదన్నారు. ప్రభుత్వ వైఫల్యాలకు తోడు ప్రకృతి వైపరీత్యాలతో పంటలకు విపరీత నష్టం వాటిల్లిందన్నారు. అకాల వర్షం, పెనుగాలులకు కడప, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలో అరటి, తమలపాకు పంటలకు నష్టం వాటిల్లినట్లు ఆవేదన వెలిబుచ్చారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, ఎకరాకు రూ.20 వేలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మద్దతు ధరకు కొనుగోలు కేంద్రాలు తెరిచి పంట ఉత్పత్తులను కొనుగోలు చేయాలని కోరారు. అన్నదాత సుఖీభవ కింద గతేడాది, ఈ ఏడాదితో కలిపి మొత్తం చెల్లించాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు.

## అగ్ని ప్రమాద బాధితులకు న్యాయం చేసేందుకు కృషి- జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక పట్టణంలో మంగళవారం తెల్లవారు జామున 3 గంటలకు కడప రోడ్డులోని బెంగళూరు బేకరీ లో అగ్నిప్రమాదం జరిగింది. ఈ అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే వేంపల్లి మండల అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తమై ఫైర్ ఇంజన్ ద్వారా మంటలను ఆర్పి వేసి భారీ నష్టం జరగకుండా చేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత డా దాసరి రవిశంకర్ బేకరీ యజమాని సంతోష్ కుమార్ ను ఈ అగ్ని ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి కి మరియు వేంపల్లి టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డికి ఈ అగ్ని ప్రమాదం గురించి తెలియజేశారు. వారు ఎలా జరిగింది ఎంతవరకు నష్టం జరిగిందని వివరాలు అడిగి తెలుసుకున్నారు. దాదాపు నాలుగు నుంచి ఐదు లక్షల నష్టం జరిగిందని చెప్పారు. ఈ ప్రమాదం నష్టపోయిన సంతోష్ కుమార్ కు సాధ్యమైనంత వరకు ప్రభుత్వం ద్వారా ఈ అగ్ని ప్రమాదంలో జరిగిన నష్టానికి ఆర్థిక సాయం జరిగేలా చూస్తామని దాసరి రవిశంకర్ అన్నారు.

## సంపును పరిశీలించిన సీఈఓ

ప్రజాభూమి ముద్దనూరు

స్థానిక జిల్లా పరిషత్తు పాఠశాల సమీపంలో ఉన్న గండికోట రిజర్వాయర్ అనుసంధానంతో నడుస్తున్న తాగునీటి సంపును సీఈవో ఓబులమ్మ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె అధికారులతో మాట్లాడుతూ మండలంలోని ప్రస్తుతం24 గ్రామాలకు తాగు నీటిని కచ్చితంగా పంపిణీ చేసే విధంగా చర్యలు చేపట్టాలని అలాగే తాగునీటి ట్యాంకులను కూడా శుభ్రం చేయాలని ఆదేశించారు. అనంతరం మండల అభివృద్ధి కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేసి ప్రతి అధికారి సమయపాలన పాటించాలని అలా పాటించని వారిపై చర్యలు తప్పవని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ముకుంద రెడ్డి, ఏవో అరుంధతి, సీఈఓ టెక్నికల్ అడ్వైజర్ కిరణ్ కుమార్ రెడ్డి, ఆర్ డబ్ల్యు యస్ డి,ఇ,మోహన్, ఏఈ హరీష్, వివో పి ఆర్ డి వీరభద్రుడు, మేజర్ పంచాయతీ సెక్రెటరీ నరసింహులు సంబంధిత గుత్తేదారులు ఉన్నారు.



## ఇఫ్తార్-ఈద్ మిలాన్ బాయ్ కాట్ చేయండి

ప్రజాభూమి, పులివెందుల



వక్ఫ్ తీర్మానం బిల్లును సపోర్ట్ చేసిన ప్రక్రియలో భాగంగా జమీయత్ ఉలమా ఎ హింద్ చంద్రబాబు నాయుడు, నితీష్ కుమార్, చిరాగ్ పాశ్వాన్ల వారు ఇచ్చే ఏ విందు కార్యక్రమంలో నైనా అనగా ఇఫ్తార్ మరియు పండుగ రోజు విందులను బాయ్ కాట్ చేసింది. దేశవ్యాప్తంగా ప్రతి ముస్లిం సోదరు లు బాయ్ కాట్ చేయాలని ఆదేశాలను జారీ చేసా రు. ప్రెసిడెంట్ మౌలానా సయ్యద్ అర్షద్ జిల్లా వైసిపి ఆర్గనైజింగ్ సెక్రెటరీ నూరుల్లాహ్ విలేకరుల తో మాట్లాడుతూ వక్ఫ్ బిల్లుకు మద్దతిచ్చిన బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఇఫ్తార్ విందును బీహార్ ముస్లిం సోదరులు ఇప్పటికే బహిష్కరించా రు.. అలాగే మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన ఇఫ్తార్ విందును ఆంధ్రప్రదేశ్ ముస్లిం సోదరులు కూడా బహిష్కరించారని, రంజాన్ మాసం కాబట్టి ప్రజలు ఉపవాసం ఉండి ఎటు వంటి ఉద్యమాలు చేపట్టలేదు పండుగ తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ముస్లిం నేతలు,ఓబిసి, ఎస్సీ ఎస్టీ దళిత ఇతర మైనార్టీ వర్గాలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు ధర్నాలు రాస్తారోకో చేయటానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

## క్షయ వ్యాధి పట్ల అప్రమత్తత అవసరం
## టీబి యూనిట్ సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ గోవిందరాజు






ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం పట్టణంలోని స్థానిక సాధన డిగ్రీ కళాశాలలో నెహ్రూయువకేంద్ర మై భారత్ మరియు దీక్ష యూత్ సర్వీస్ ఆర్గనైజేషన్ ప్రతినిధి శ్రీధర సాయి సుబ్బారావు ఆధ్వర్యంలో టీబి వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీబి యూనిట్ సూపర్వైజర్ గోవిందరాజు పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కలిగించారు. క్షయ వ్యాధి ప్రమాదకరమైనదని అయినప్పటికీ నివారణ ఖచ్చితంగా సాధ్యమేనన్నారు రెండు వారాలకు మించి దగ్గు కళ్ళతో రక్తపు చారికలు ఆయాసం చెస్ట్ ఎక్సరేలో మరకలు వంటివి క్షయ వ్యాధి లక్షణాలు అన్నారు. వ్యాధిని తొలి దశలో గుర్తిస్తే నివారణ అత్యంత సులభతలమన్నారు వ్యాధిపట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం ఈ వ్యాధి నిర్ధారణ పరీక్షలు పూర్తి కాల మందులు ఉచితంగా అందజేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీధర్, కళాశాల టిపిఓ పవన్ కుమార్, జువాలజి విభాగాదిపతి డాక్టర్ పీఆర్కే ప్రసాద్ , ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## రాయవరం కేజీబీవీ లో ప్రవేశాలకు ఆన్లైన్ అడ్మిషన్లు దరఖాస్తు స్వీకరణ

ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురంలో రాయవరం కేజీబీవీలో 2025-2026 విద్యా సంవత్సరానికి 6వ తరగతి ఇంటర్ ఫస్టియర్ సంవత్సరంలో ప్రవేశాలకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని తెలియజేశారు. మార్చి 22 నుంచి ఏప్రిల్ 11 వరకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఫోన్ ద్వారా సమాచారం తెలియజేస్తారన్నారు. ప్రత్యేక అధికారి జి విజయలక్ష్మి ప్రకటనలో తెలియజేశారు. పూర్తి వివరాలకు 8008797255 నెంబర్ సంప్రది సంప్రదించాలని కోరారు

## కందులు శనగలు అమ్మకాల కొరకు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి ఏ. ఓ



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం మండలంలోని గజ్జలకొండ, నాయుడు పల్లి గ్రామాల యందు పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు నిర్వహించడం జరిగింది. ఆ కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ రైతులు అందరూ కందులు మరియు శనగలు అమ్మకాల కొరకు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగించుకోవాలి కోరారు. మార్కాపురం లోని మార్కెట్ యార్డ్ నందు ఏ.పీ.మార్కెఫెడ్ మరియు నా ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కందుల మరియు శనగలు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. కందులు మరియు శనగల కొనుగోలు కేంద్రాన్ని కనీస మద్దతు ధర రైతులకు కల్పించేందుకు ప్రభుత్వం ఒక క్వింటాల్ కందులు రూ.7550 మరియు శనగలు రూ.5650 లకు మార్కుఫెడ్, నాఫెడ్ వారి ఆధ్వర్యంలో కొనుగోలు జరుగుతుందని, కావున కంది, మరియు శనగల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యసాయాధికారి, మార్కాపురం దేవిరెడ్డి శ్రీనివాసులు తెలిపారుఈ కార్యక్రమంలో గజ్జలకొండ, నాయుడు పల్లి రైతు సేవా కేంద్రం సిబ్బంది నవీన్, పవనేశ్వరి మరియు ఆయా గ్రామాల్లో రైతులు పాల్గొన్నారు .

## ధనంజయలు పార్థివదేహాన్నికిపూలమాలవేసి నివాళు లర్పించిన పులివర్తి నాని..!



ప్రజా భూమి ,చంద్రగిరి:

తిరుపతి జిల్లా, చంద్రగిరి నియోజక వర్గం, పాకాల మండలం, కె.వడ్డేపల్లి పంచాయతీ, పోలిరెడ్డిగారిపల్లి గ్రామానికి చెందిన టిడిపి కి చెన్నా ధనంజయలు అనారోగ్యంతో మృతి చెందిన విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మంగళవారం పాకాల జడ్పిటిసి నంగా పద్మజా బాబు రెడ్డి,స్థానిక నాయకులతో కలిసి ధనంజయలు పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని,మీ కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి చంద్రగిరి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కృష్ణమనేని సావిత్రి,బొల్లినేని మహేష్,మాజీ సర్పంచ్ శశికళ,అనంతనే బాలాజీనాయుడు, జగదీష్,సురేష్,సుధాకర్ నాయుడు,కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ప్రభుత్వ ఇళ్లు మంజూరు- అదే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**
**- ఎన్టీఆర్ హౌసింగ్ స్కీమ్ కింద అదనపు నిధులు మంజూరు**
**- నగరంలో 1054 మందికి కోటి 51 లక్షలు అందచేత**



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం :

రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ వారి సొంతింటి కలను నెరవేర్చాలని తమ కూటమి ప్రభుత్వం ధ్యేయంగా పెట్టుకుందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) పేర్కొన్నారు. ఎన్టీఆర్ హౌసింగ్ స్కీమ్ కింద ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అదనంగా మంజూరైన నిధులను మంగళవారం సాయంత్రం తిలక్ రోడ్డులోని పార్టీ కార్యాలయం వద్ద 1054 మంది లబ్ధిదారులకు రూ. 1,51,27,500లను కూటమి నాయకులతో కలిసి అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గృహ నిర్మాణం కోసం ఎస్సీలకు అదనంగా రూ. 50,000, ఎస్టీలకు రూ. 75,000 మరియు నేత కార్మికులకు రూ. 50,000 లను ప్రభుత్వం అదనంగా కేటాయించిందన్నారు. గతంలో లక్షా 80 వేలు ఇవ్వడం జరిగింది... ప్రస్తుతం అదనంగా 50 వేలు కలిపి మొత్తం 2.30 లక్షలు అర్హులకు అందించడం జరుగుతోందన్నారు. మురికివాడలు మరియు అనధికార నివాసితులకు నాణ్యమైన గృహాలను అందించడానికి ప్రభుత్వం ఎన్టీఆర్ హౌసింగ్ స్కీమ్ ను ప్రారంభించిందన్నారు. ప్రభుత్వ గృహనిర్మాణ పథకానికి ఇప్పటికే వేల కోట్లు కేటాయించడం జరిగిందని, భవిష్యత్తులో మరిన్ని నిధులు కేటాయించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారన్నారు. ఎన్టీఆర్ హౌసింగ్ పథకం కింద రాష్ట్ర వ్యాప్తంగా 6.40 లక్షల ఇళ్లు నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుని, మార్చి 2026 నాటికి ఈ గృహ ప్రాజెక్టులను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, రెవెన్యూ అధికారులు, నగర పాలక సంస్థ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకల్యాణవేంకటేశ్వరస్వామివారికి సప్త వర్ణ శోభితపుష్పయాగం..!

ప్రజాభూమి, చంద్రగిరి:





శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో మంగళవారం పుష్పయాగ మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం7నుండి 10గంటలవరకు యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 10 నుండి 11 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంలతో అభిషేకం చేశారు. మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు పుష్పయాగంకన్నులపండుగగా నిర్వహించారు. 12 రకాల పుష్పాలు, 6 రకాల ఆకులతో స్వామి వారికి పుష్పయాగాన్ని నిర్వహించారు. చామంతి, రోజాలు, గన్నేరు, సంపంగి, మల్లెలు, రుక్షి, కనకాంబరాలు, తామర, కలువ, మొగలి రేకులు, మాను సంపంగి పుష్పాలు, తులసి, దవనం, మరవం, బిల్వం, పన్నీరాకు వంటి ఆకులను ఉపయోగించారు పుష్పయాగానికి 4 టన్నుల పుష్పాలను దాతలు విరాళంగా అందించారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల నుండి పుష్పాలు విరాళంగా అందాయి. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు సుచిత్ర ఎల్ల, ఆలయ ప్రత్యేక శ్రేణి డిప్యూటీ ఈవోవరలక్ష్మి, గార్డెన్ సూపరింటెండెంట్ శ్రీనివాసులు, గార్డెన్ మేనేజర్ జనార్దన్ రెడ్డి, ఏఈవో గోపినాథ్, సూపరింటెండెంట్లు రమేష్, రాజ్‌కుమార్, ఆలయ అర్చకులు బాలాజి రంగాచార్యులు, టెంపుల్ ఇన్స్పెక్టర్ ధనశేఖర్, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తారవిందుఏర్పాటుచేసినపులివర్తి నాని..!





ప్రజాభూమి, చంద్రగిరి

పార్టీలకు అతీతంగా ముస్లింసోదరులకుచంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని శుక్రవారం చంద్రగిరిలోని ఎంఎస్ఆర్ కళ్యాణ మండపంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. రంజాన్ నెలఉపవాసం విరమించిన ముస్లింసోదరులకుఆయన పండ్లుఅందజేశారు. ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రంజాన్ మాసం పవిత్రమైన నెల అని, ఇది మత సామరస్యానికి ఉదాహరణ అని ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. నెలవంక కనిపించినప్పటి నుంచి ముస్లిం సోదరులు ఉపవాసం ఉండి భక్తితో ప్రార్థనలుచేస్తారని తెలిపారు. రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు ముందస్తు శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లిం సోదరులకు ఏ కష్టం వచ్చినా తనను సంప్రదించాలని కోరారు. పలు సమస్యలు నా దృష్టికి ముస్లిం మత పెద్దలు తీసుకువచ్చినట్లు తెలిపారు. ముస్లిం పెద్దలకు సోదరులకు అన్ని విధాలుగా ఆదుకుంటానని హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు ఎన్నికల తరవాత మనమంతా ఒక్కటే. పార్టీలకతీతంగా కలసి పని చేద్దాం. అభివృద్ధిని కలసి సాధిద్దాం. అని ముస్లిం సోదరులకుపిలుపునిచ్చారు ముస్లిం సోదరులకు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు లోస్వయంగా ఎమ్మెల్యే వడ్డించారు. ఎమ్మెల్యే స్వయంగా అందరిని పలకరిస్తూ వడ్డించడం ఎంతో సంతోషంగా ఉందని ముస్లిం సోదరులు తెలిపారు.

## వ్యవసాయాన్ని నిర్వీర్యం చేయవద్దు.

**పంటలకి కనీస మద్దతు ధర చట్టం చేయాలి**
**సిపిఐ రాజకీయ ప్రచార జాత లో అక్కినేని వనజ డిమాండ్**
**కమ్యూనిజం అజేయమైనది**
**సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



భారత దేశంలో వ్యవసాయాన్ని పరిరక్షించాలని, పంటలకు కనీస మద్దతు ధర చట్టం చేయాలని, రూ.మూడు లక్షల వరకు రైతులకు రుణమాఫీ చేసి ఆదుకోవాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ కోరారు.

సీపీఐ రాజకీయ ప్రచార జాత లో భాగంగా నేడు మంగళవారిపేట, కొబ్బరికాయ మార్కట్ వార్డులలో ప్రచార జాత నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ
మోదీ ఎన్నికల ముందు స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేసి రైతులను ఆదుకుంటామని భరోసా ఇచ్చిందని గుర్తు చేశారు. అయితే ఆ తర్వాత కొద్ది కాలానికి ఈ సిఫార్సులు అమలు చేయడం సాధ్యం కాదని మోడీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది అన్నారు. దేశ సంపదలో అధిక భాగం వ్యవసాయ ఉత్పత్తుల ద్వారానే వస్తుందని గ్రహించిన కార్పొరేట్ సంస్థల వారు
చేసిన సూచనల మేరకు కరోనా తీవ్రంగా ఉన్న సమయంలో మూడు నల్ల చట్టాలను కేంద్ర ప్రభుత్వం ఆమోదించిందన్నారు. ఈ చట్టాలు కు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఏడాదిన్నర పాటు రైతులు పెద్ద ఎత్తున ఆందోళన చేశారని గుర్తు చేశారు. వ్యవసాయంలో కార్పొరేటీకరణను అనుమతించడానికి జరుగుతున్న కుట్రను రైతులు ఉత్తరాది రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున ఉద్యమించి నిలువరించారని తెలిపారు. రైతుల ఆందోళనకు తలొగ్గిన మోడీ ప్రభుత్వం ఈ చట్టాలను వెనక్కి తీసుకుంటున్నట్టు ప్రకటించినప్పటికీ అంబానీ, ఆదాని ఒత్తిడి మేరకు మళ్ళీ ఏదోరూపంలో వీటిని అమలు చేయడానికి సన్నద్ధమవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా గత నాలుగేళ్లుగా రైతులు ఉద్యమిస్తూనే ఉన్నారని తెలిపారు. స్వామినాథన్ సిఫార్సుల అమలు లో భాగంగా ఉత్పత్తి వ్యయానికి 50 శాతం కలిపి కనీసం మద్దతు ధరలు నిర్ణయించాలని ఈ మేరకు చట్టం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఈ ఏడాది అన్ని రకాల పంటలకు కనీస మద్దతు ధరలు రాలేదన్నారు. పంజాబ్ లో కేంద్ర చట్టాలకు వ్యతిరేకంగా అసెంబ్లీ తీర్మానం చేసిందని రాష్ట్రంలో కూడా ఇలాగే తీర్మానం చేయాలన్నారు. కమ్యూనిజం అజేయమైనది. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు మాట్లాడుతూ భారత దేశంలో 100 సంవత్సరాలు చరిత్ర కలిగిన విప్లవకర ఏకైక రాజకీయ పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు రాజకీయ లపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరంనేటి యువత పై వుందన్నారు ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రాణాలర్పించిన రజాకారులను తరిమికొట్టి పేదలకు భూములు పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీ కానీ నేడు భారతదేశంలో అనేక సంస్కరణలో వచ్చాయని ఈ సంస్కరణలో పేదలను అభివృద్ధి పరచడంలో ఎంత మాత్రం ఉపయోగపడాత లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఆర్థిక సామాజిక స్థితిగతులపై ఎప్పటికప్పుడు మెలకువగా ఉంటూ గమనిస్తూ దేశ చరిత్రలో సమగ్ర అభివృద్ధిలో సమగ్ర అభివృద్ధిలోతమ వంతు పాత్ర వహించాలని అ నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక పాలనను నిరసించాలని ఆయన పిలుపు నిచ్చారు. ఉపాధి హామీ చట్టం ప్రవేశపెట్టడంలో కమ్యూనిస్టుల పాత్ర కీలకమని తెలిపారు ప్రతి కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు రాజకీయ సైద్దాంతిగా అవగాహన కల్పించుకోవాలని లేకుంటే మతోన్మాదులను ఎదిరించలేమని నేడు కేంద్రంలో నియంతృత్వ పరిపాలన సాగిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం మద్దతుగా అండగా నిలబడటం సిగ్గుచేటు అని అన్నారు . ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కుంద్రపు రాంబాబు, నగర కార్యదర్శి వి కొండలరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు కె జ్యోతి రాజు, పి లావణ్య కె శ్రీనివాస్ , చింతలపూడి సునీల్, జట్ల సంఘం కార్యదర్శి సప్ప రమణ, అప్పల నాయుడు, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి త్రిమూర్తులు, ఏ ఐ ఎస్ ఫ్ జిల్లా అధ్యక్షులు కె ఉషారాణి, టౌన్ కమిటీ సభ్యులు టి నాగేశ్వరరావు పేపర్ మిల్ నాయకులు కె రామకృష్ణ మహిళలు నాగమ్మ రమణమ్మ పాల్గొన్నారు.

## ఫార్మసీ విద్యార్థిని ఆత్మహత్యా యత్నంపై విచారణ జరపాలి

**లైంగికంగా వేధించిన డాక్టర్ పై చర్యలు తీసుకోవాలి**
**న్యాయం జరిగే వరకు బాధిత యువతికి అండగా ఉంటాం**
**రాజమహేంద్రవరం మాజీ ఎంపీ మార్గాన్ని భరత్ రామ్**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



ఒక ఫార్మసీ కాలేజీలో చదువుతూ నగరంలోని ఒక హాస్పిటల్లో ఇంటర్నన్ షిప్పు చేస్తున్న విద్యార్థిని ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ డిమాండ్ చేసారు. లైంగిక వేధింపులకు పాల్పడిన డాక్టర్ పై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు. ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం రాసన్నగూడెంకి చెందిన ఒక విద్యార్థిని వికాస్ ఫార్మసీ కాలేజీలో బి ఫార్మసీ చదువుతూ, చివరి సంవత్సరం కావడంతో స్థానిక ప్రయివేటు హాస్పిటల్ లో ఇంటర్న్ షిప్ చేస్తోంది ఇదే హాస్పిటల్లో పిఆర్ఓగా ఉన్న డాక్టర్ దీపక్ ఈ అమ్మాయిని గత కొంతకాలంగా లైంగికంగా వేధిస్తున్నట్టు, హాస్పిటల్ యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లడంతోరెండుసార్లు ఆమెను డా దీపక్ కొట్టినట్లు, దాంతో తీవ్ర మనస్తాపం చెంది ఆదివారం రాత్రి నియోవెక్ 10 అనే ఇంజక్షన్ను ఎక్కించుకొని ఆసుపత్రిలోనే ఆత్మహత్యయత్నానికి పాల్పడినట్లు సదరు విద్యార్థిని సూసైడ్ లెటర్ రాసింది. ఆత్మహత్యాయత్నం చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దాంతో విద్యార్థిని తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు మంగళవారం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ కి వెళ్లే జంక్షన్ దగ్గర ధర్నా నిర్వహించారు. వుయ్ వాంట్ జస్టీస్ అంటూ నినాదాలతో మానవహారం నిర్వహించారు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీ భరత్ ఆందోళన చేస్తున్న ప్రాంతానికి చేరుకోవడంతో విద్యార్థిని తల్లిదండ్రులు, బంధువులు రోదిస్తూ విషయం ఆయన దృష్టికి తెచ్చారు. సూసైడ్ లెటర్ గా చెప్పబడే డైరీలో కాగితాల జిరాక్స్ కాపీలను చూపించారు. ఈసందర్బంగా భరత్ మీడియాతో మాట్లాడుతూ 72గంటల తర్వాత ఈ ఘటన వెలుగులోకి రావడం శోచనీయం, బాధాకరం అని అన్నారు. ఇలాంటి ఘటనల విషయంలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణమన్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, మహిళలపై జరిగే అకృత్యాలకు అంతులేకుండా పోతోందని భరత్ అన్నారు. మూడు రోజులక్రితం యువతి ఆత్మహత్యాయత్నానికి పాల్పడితే , ఈ ఘటన వెలుగులోకి రాలేదంటే ఏమనాలని ఆయన ప్రశ్నించారు. తల్లిదండ్రులు, విద్యార్థులు రెండు గంటలకు పైగా ధర్నా చేస్తున్నపుడు కూడా ప్రభుత్వ స్పందన ఏమాత్రం కనిపించకపోవడం వింతగా ఉందని ఆయన వాపోయారు. జగనన్న ప్రభుత్వం తెచ్చిన దిశ యాప్ ఉన్నపుడు మహిళలకు ఎంతో రక్షణ ఉండేదని, తప్పు చేయడానికి భయపడేవారని భరత్ అన్నారు.

మరోపక్క నిందితుడిపై హాస్పిటల్ యాజమాన్యం ఎలాంటి చర్యలు తీసుకుందో చెప్పాలని మాజీ ఎంపీ భరత్ పేర్కొన్నారు. లైంగికంగా వేధించిన విషయాన్ని కూడా ఇందులో బాధితురాలు ప్రస్తావించడాన్ని భరత్ గుర్తుచేస్తూ, వేధింపులకు పాల్పడిన డాక్టర్ ని అరెస్టు చేసి, సమగ్ర దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. బాధిత యువతికి పూర్తిగా అండగా ఉంటామని, ఆమె తల్లిదండ్రులకు , విద్యార్థులకు చెబుతున్నామన్నారు. ఎలాంటి రాజకీయ వత్తిడికి అవకాశం లేకుండా యువతికి న్యాయం చేయాలని డిమాండ్ చేసారు. ఆమె ఆరోగ్య పరిస్థితిపై హెల్త్ బులిటెన్ కూడా ఇప్పించే కార్యక్రమాన్ని కూడా చేస్తామని అన్నారు.




Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. and Published from H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. Editor : K.PURUSHOTHAMA KUMAR. Cell :9110780469/ 9502116677